HYDERABAD EDITION

హైదరాబాదు
గురువారం
8-1-1981

THE ANDHRA PATRIKA
Regd. No. H/HD 231
Licenced to Post
Without Prepayment

PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO

హైదరాబాదు ఎడిషన్
సంపుటం 67
సంచిక : 275
పుటలు : 6
వెల: 35 పైసలు

ఆంధ్రసచిత్రవారపత్రిక
ప్రతి శుక్రవారం
కొత్త సీరియల్స్‌తో వ్యంగ్య చిత్రాలతో తాజాసినీవార్తలతో వెలువడుతున్నది.
తప్పక చదవండి

ఆంధ్రపత్రిక చందా వివరాలు

	విడెంటు ద్వారా రూ. పై.	పోస్టు ద్వారా రూ. పై.
నెలకు	 11-10	11-85
మూడు నెలలకు	 33-30	35-55
ఆరు నెలలకు	 66-60	71-10
సంవత్సరానికి	 133-20	142-20

హైదరాబాదిలోని పుతలిబౌలిలో రెండు వర్కుషాపులు అగ్నిప్రమాదానికి గురయ్యాయి. అగ్నిప్రమాదం తాలూకు దృశ్యాలను ఈ ఫోటోలో చూడవచ్చును.

200కోట్లతో ఎగుమతి, దిగుమతిబాంకు

న్యూఢిల్లీ, జనవరి 7: పూర్తిగా ప్రభుత్వ యాజమాన్యంలోనే వుండే ఎగుమతి— దిగుమతి బాంకు చట్టబద్ధమయిన కార్పొరేషన్‌గా నెలకొల్పబడుతున్నది. దీని అనుమతి పొందిన మూలధనం రు. 200 కోట్లు.

ఈ బాంకు గురించిన వివరాలను కేంద్ర మంత్రి మండలి ఖరారు చేసింది. ప్రజల వద్దనుంచి ఇది డిపాజిట్లు స్వీకరిస్తుంది. మార్కెట్‌లో ఋణాలు సేకరిస్తుంది. విదేశాల నుంచి నిధులను కూడా అప్పుగా తీసుకోవచ్చు.

ఎగుమతిదారులు చాలా కాలంగా ఇలాంటి బాంకు ఏర్పాటును కోరుతున్నారు. ఎగుమతి దారుల ప్రతినిధులు నలుగురు ఇందులో డైరెక్టర్లుగా వుంటారు. ఎగుమతిదారులకు బాంకు అప్పురిస్తుంది. వడ్డీ రేటు దేశంలో ఇతరత్రా వుండేదానికంటే తక్కువే.

పార్లమెంటు చట్టం ద్వారా ఇది ఏర్పాటవుతుంది. దిగుమతులకు పెట్టుబడి సమకూరుస్తుంది. ఋణాలకు విడిగానూ ఇతర వాణిజ్య బాంకుల తో కలిసిగానూ పోనూ నిస్తుంది.

రిజర్వు బాంకు నుంచి స్వల్పకాలిక, దీర్ఘకాలిక నిధులను అప్పుగా తీసుకునేందుకు గాను ఈ బాంకుకు అనుమతించాలంటే రిజర్వు బాంకు చట్టం సవరించాల్సి వుంటుంది.

ఈ క్రొత్త బాంకు ప్రధాన కార్యస్థానం బొంబాయిలో వుంటుంది.

ప్రత్యక్ష పన్నుల చట్టాల పరిశీలన : కమిటీ ఏర్పాటు

ప్రత్యక్షపన్నుల శాసనాలను సూక్ష్మీకరించి క్రమపద్ధతిలో పెట్టడానికి ఇప్పుడున్న ప్రతిపాదనలను శాసనరూపంలో తేవడానికి ఒక అధికారుల సంఘం కృషి చేస్తుంది. ఈ సంఘాన్ని వెంటనే ఏర్పాటు చేయాలనిమంత్రి వర్గం నిర్ణయించింది. ఇక ఏడు వారాలలో కేంద్రబడ్జెట్ సమర్పించబడగలదు.

ప్రత్యేక పన్నుల కేంద్ర మండలి చెయిర్మన్ ఈ సంఘానికి అధ్యక్షులుగా వుంటారు. ఈ సంఘం పన్నుల శాసనాలను త్వరగా పరిశీలిస్తుంది.

హిందూ వివాహాల చట్టం సవరణ బిల్లు

వివాహం ఘోరంగా విఫలమై నప్పుడు దానిని విడాకులకు కారణంగా పొందుపరిచే దానికి వీలిచ్చే బిలు ను తీసుకురావడానికి ప్రభుత్వం నిశ్చయించింది.

ఈ బిల్లు హిందూవివాహచట్టాన్ని, ప్రత్యేక వివాహ చట్టాన్ని లాకమిషన్ 71 వ నివేదికలో చేయబడిన సిఫారుసుల ఆధారంగా సవరిస్తుంది.

ఫిల్మ్ పరిశ్రమ, సినిమా హాళ్లలో పనిచేసే కొన్ని తరగతుల కార్మికులప్రయోజనాలు కాపాడ డానికి శాసనాన్ని తీసుకురావాలని కేంద్ర మంత్రివర్గం నిర్ణయించింది.

పెద్దమంత్రివర్గం: ప్రదానికి కారణాలు వివరించడానికిఅంజయ్య ఢిల్లీప్రయాణం

వెలాఖరుకు ఆంధ్ర పీ. సీ. సీ. (ఐ) అధ్యక్షుని నియామకం

న్యూఢిల్లీ, జనవరి 7: గుజరాత్ ముఖ్యమంత్రి శ్రీ మాధవ్‌సింగ్ సోలంకీ, పంజాబు ముఖ్యమంత్రి శ్రీ దర్బారా సింగ్ తమ రాష్ట్రాలలోని ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) సంఘాలకు అధ్యక్షులుగా కొనసాగుతారు. ఆంధ్రప్రదేశ్ పీ. సీ. సీ. (ఐ) అధ్యక్షునిగానైన తిని నియమించేది ఈవెలాఖరుకు నిర్ణయం జరుగుతుందని భావించబడుతున్నది.

పీ. ఐ. సీ. సీ. (ఐ) ప్రధానకార్యదర్శి శ్రీ ఎస్. ఎస్. మహాపాత్ర శ్రీ సోలంకిని, శ్రీ దర్బారా సింగ్‌ను ఆరాష్ట్రాల పీ. సీ. సీ. (ఐ) అధ్యక్షులుగా కొనసాగించడానికి గల కారణాలను వివరించారు.

తాను ఆంధ్రప్రదేశ్ నాయకులతోనూ, రాష్ట్రానికి చెందిన కేంద్రమంత్రులతోనూ పీ. సీ. సీ (ఐ) కొత్త అధ్యక్షుని ఎంపికనిమిత్తం చర్చలు జరుపుతున్నట్లు ఆయన చెప్పారు. ఈ వెలాఖరుకు ఖరారుగా ఒకరిని ఎంపిక చేయడం జరుగుతుందనుకుంటున్నారు.

మహారాష్ట్ర పీ. సీ. సీ. (ఐ) అధ్యక్షుని గా శ్రీమతి ప్రమీలాతాయ్ పాటిల్‌స్థానంలో శ్రీ గులాబ్‌రావు రఘునాథరావు పాటిల్ నియమింపబడ్డారు.

హైదరాబాదు, జనవరి 7: ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య, ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీనికలుసుకోవడానికి రేపు సాయంత్రం ఢిల్లీ వెళ్తున్నారు.

ఆయన అసలు వచ్చేవారం ఢిల్లీ వెళ్ళాలనుకున్నారు. కాని రాజ్యసభలోని కాంగ్రెస్ (ఐ) సభ్యుడు శ్రీ చదలవాడ వెంకటరావు మృతి చెందడంతో ఆయన కృష్ణా,గుంటూరు జిల్లాల పర్యటనను రద్దు చేసుకున్నారు. అందువల్ల ఆయన ఇప్పుడు రేపుసాయంత్రం ఢిల్లీ వెళ్ళాలని నిర్ణయించుకున్నారు.

ఆయన శ్రీమతిగాంధిని 9వ తేదీన కలుసుకుంటారు. రాష్ట్రంలోని అనావృష్టి పరిస్థితి గురించి ఆయన ఆమెతో చర్చించవచ్చునని అనుకుంటున్నారు. రాజ్యసభలోని ఖాళీలను భర్తీచేసే విషయాన్ని, రానున్న పంచాయతీరాజ్, స్థానిక సంస్థల ఎన్నికలు దృష్ట్యా ప్రదేశ్ కాంగ్రెస్ (ఐ) పునర్నిర్మాణం గురించి కూడా ఆయన ఆమెతో చర్చించవచ్చును.

శ్రీ అంజయ్య మంత్రివర్గ సభ్యుల సంఖ్య చాలా పెద్దదిగా ఉన్నది. ఈ విషయం కూడా ఉభయుల చర్చలలో ప్రస్తావనకు రావచు ను. కాంగ్రెస్ (ఐ) పార్లమెంటరీ బోర్డు ఇటీవలి సమావేశంలో ఈ విషయాన్ని పరిశీలించింది. తాను ఏ పరిస్థితులలో పెద్ద మంత్రివర్గాన్ని ఏర్పాటు చేసుకొనవలసి వచ్చిందో ముఖ్యమంత్రి శ్రీమతి గాంధికి వివరిస్తారని ముఖ్యమంత్రికి సన్నిహితులైన వారు తెలుపుతున్నారు.

దీర్ఘకాలం రాజకీయ ప్రతిష్టంభన కొనసాగిన సిమ్లాట, ఒక వంక ఉద్యోగులు ఆందోళనలు ప్రారంభించడానికి చేతులు కలిసిన సమయంలో, ఎన్. జి. వో. లు నిరవధిక సమ్మెను జరపడానికి సన్నాహాలుజరుపుతున్న సమయంలో శ్రీ అంజయ్య ముఖ్యమంత్రి పదవిని స్వీకరించారు. ఈ స్థితిలో పార్టీని సమైక్యంగా, పటిష్టంగా ఉంచడం తన ప్రథమ కర్తవ్యం అని ఆయన భావించారు. అందువల్ల ఆయన అన్ని ప్రాంతాలకు అన్ని జిల్లాలకు, పార్టీలోని అన్ని వర్గాలకు కూడా ప్రాతినిధ్యం ఇచ్చి విశాలమైన ప్రాతిపదికపై మంత్రివర్గాన్ని ఏర్పాటు చేయడానికే నిర్ణయించుకున్నారు.

ఆందోళనకు ఎట్టి అవకాశం ఇవ్వకుండా తమ ప్రభుత్వం రైతులు, నెనుకబడిన తరగతుల వారు, మున్నగువారి సంక్షేమానికి తీసుకున్న వివిధ నిర్ణయాలను కూడా ఆయన ప్రధానికి వివరిస్తారు.

విశాల ప్రాతిపదికన ఏర్పాటు చేయబడిన మంత్రివర్గం శ్రీ అంజయ్య పరిస్థితిని సమర్థంగా ఎదుర్కోవడానికి సాయపడింది. ఆయనకు సన్నిహితులైన వారు భావిస్తున్నారు.

అయితే శ్రీ అంజయ్య ఈ వ్యవహారాన్ని శ్రీమతి గాంధి చేతులలో ఉంచుతారని, ఆమె ఏ నిర్ణయం తీసుకుంటే దానిని అమలు పరుస్తారని వీరు చెప్పారు.

సింగరేణిగనులవంస్థ అధికారి వివరణ

హైదరాబాదు, జనవరి 7: సింగరేణి గనుల నిర్వహణాపైన చెయిర్మన్ పైన చేయబడిన ఆరోపణలు నిరాధారమని కంపెనీ ప్రతినిధి చెప్పారు.

"ఫైళ్ళు తరచు ఆడిట్ చేయబడుతాయి. కంపెనీల శాసనం ప్రకారం ఇది జరుగుతుంది. ఎ. జి. కార్యాలయం ఆడిటర్లు కూడా తనిఖీ చేస్తారు. ఈ ఫైళ్ళు ఏ అధికారి వద్ద వుండవు. అన్నీ అయా సెక్షన్ల లోనే వుం టాయి. అక్కడ్నుంచి ముందుగా నిర్ణయించబడుతాయి. దిగుమతి సామగ్రి విషయంలో జాప్యం వంటి అవరోధాలు బొగ్గు పరిశ్రమను క్రొత్తకాదు. అటువంటప్పుడు యాజమాన్యం ఏమీ చెయ్యలేదు. పారిశ్రామిక శాంతి ఎప్పుడు భగ్నమవడం అనేది జరుగవ పోవచ్చు. అయినా ఉత్పత్తి పెంపుదలకు కృషి జరుగుతూనే వుంటుంది. బొగ్గు ఉత్పత్తిలో రికార్డు సాధిస్తున్న తరుణంలో ఇలాంటి ఆరోపణ రావడం నిరుత్సాహం కలిగిస్తున్నది. ఆర్థిక విభాగంలో అవసరపు అధికారుల నియామకం అవసరపు పని భారం మోయడానికేవనిగుర్తించాలి. ఫైనాన్స్, అకౌంట్సు ప్రధాన అధికారే ఇప్పటికే ఆ శాఖపై పర్యవేక్షణాధికారులు కలిగివున్నారు. నియామకాలు, తొలగింపులు నిర్వహణ సౌలభ్యం దృష్ట్యా జరుగుతాయి" అని వివరించారు.

సిగరెట్లు అమ్మేయంత్రం

టోక్యోలోని ఒక కంపెనీవారు సిగరెట్లు అమ్మకానికి క్రొత్తయంత్రాన్ని ప్రవేశ పెట్టారు. చాలా తక్కువ ప్రదేశం గల రెస్టారెంట్లు, యితర షాపులలో యీ యంత్రం ఉపయోగకరంగా వుంటుంది. ఈ యంత్రంలో నాలుగు రకాల సిగరెట్లను 162 పాకెట్లవరకు నిల్వ జేయవచ్చు.

సముద్రంపై నడక

హిరోషిమా విశ్వవిద్యాలయానికి చెందిన నలుగురు సాహసికులు సముద్రంపై 45 కి. మీ. నడిచి విజయాన్ని సాధించారు. ఈ సాహస కార్యక్రమంలో వీరు ప్రత్యేకంగా తయారుచేసిన "స్కీ"లను ఉపయోగించారు. దీనికి వూనుకుని ముందు ఒక నెల రోజుల పాటు సముద్రంపై నడకను అభ్యాసం చేశారు. ఈ సాహసయాత్ర నాలుగు రోజులలో ముగిసింది.

ప్రమోదంతెచ్చినప్రమాదం

ఆర్. టి. సి. హిందూపురండిపోకు చెందిన హిందూపురం— కర్నూలు "ఎక్స్‌ప్రెస్" బస్సు హిందూపురం నుండి కర్నూలుకు వెళ్ళుతూఉండగా ఉదయం సమయంలో, సమీపాన పల్లి క్రాస్ వద్ద ఆ రోడ్డును దాటుతున్న అడవి మృగమును బస్సు ఢీకొనగా ఆ ప్రదేశమునందే గిలగిల తన్నుకొని మరణించింది. ఆ మరణించిన మృగమును బస్సు డ్రైవరు, కండక్టరు ఆ బస్సులోని ప్రయాణికుల సహాయంతో పెనుకొండకు ఆ బస్సులో తీసికొనిపోయి పోలీసు డిప్యూటీ సూపరింటెండెంట్‌కు స్వాధీనపరచారు.

ఈ మృగం పెనుకొండ, హిందూపురం తాలూకా ప్రజలను, గోరంట్ల గ్రామీణులను చాల బాధ పెట్టినది. ఈ మృగాన్ని చంపాలని ఫారెస్ట్ డిపార్టుమెంటువారు రిజర్వు పోలీసులు, వేటగాళ్ళు, చాలా కాలము నుండి ప్రయత్నిస్తున్నా వారిచేతికి చిక్కక తప్పుకొని తిరుగుతూ ఉండినది. ఆ గ్రామీణులకు ఈ మృగము బెడద ఈ సంఘటన వల్ల తీరిపోయింది.

తమిళనాడు అభివృద్ధికి తెలుగువారి చేయూత

మధురై, జనవరి 7: పదునేడవ శతాబ్దంలో మధురను రాజధానిగా చేసుకుని ప్రతిభావంతంగా రాజ్యపాలన గావించిన 'తిరుమల నాయక్'పై 'ధ్వని—కాంతి' కార్యక్రమానికి హరిజనసంక్షేమ మంత్రి శ్రీ బాట్టం శ్రీరామమూర్తి ప్రారంభోత్సవం చేశారు. ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య బదులు శ్రీ భాట్టం ప్రారంభోత్సవం గావించి ఆయన ప్రసంగాన్ని చదివారు.

ప్రాచీనభవనంనుంచి తెలుగు—తమిళప్రజల సంబంధాలను గుర్తుచేస్తూ శ్రీ అంజయ్య తెలుగువారి సాంస్కృతిక చరిత్ర అభివృద్ధికి తమిళులు ఎంతో దోహదం చేయగా తమిళనాడు అభివృద్ధికి తెలుగువారు ఎంతో తోడ్పడ్డారని తెలిపారు. కర్నాటక సంగీతమూల పురుషుడు 'త్యాగరాజు' నుదహరిస్తూ భాషా పరమయిన సఖ్యతకు సాంస్కృతిక సామరస్యానికి ఆయన చిహ్నమని వర్ణించారు, వ్రాలగువారు తమిళులు ఉమ్మడిరాష్ట్రంలో కలసికట్టుగా మెలిగేవారని, 1953లో వేరుపడినా సోదరభావంతో బంధాలు నిలుపుకునే వున్నారని వివరించారు. మద్రాసుకు కృష్ణా జలాలు ఇవ్వడానికి ఆంధ్రప్రదేశ్ అంగీకరించిన విషయం ప్రస్తావిస్తూ ఆంధ్ర తరచు దుర్భిక్షానికి గురియవుతున్నా, ప్రతినీటిచుక్క ఎంతో అవసరమయినా ఇతరులను పంపిణీ చేయడానికి అంగీకరించిందని అన్నారు. అవకాశాలన్ను ఉపయోగించుకుంటూ సవాళ్లను కలసి కట్టుగా ఎదుర్కోవాలని కోరారు.

ఇదివ ప్రపంచ తమిళ మహాసభల సందర్భంగా తమిళనాడు ప్రభుత్వం ఈ కార్యక్రమం ఏర్పాటు చేసింది.

పేరంటంలో తొక్కిసలాట: ఎనిమిది మంది మృతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
విజయవాడ, జనవరి 7: ఇక్కడ పాత బస్టీలో బ్రాహ్మణవీధిని అనుకుని ఉన్న చిన్న సందులో ఒక ఇంట్లో ఒక అమ్మాయి రజస్వల అయిన సందర్భంలో పేరంటం జరుగుతూఉండగా గదిలోని ఎలక్ట్రిక్ స్విచ్‌చోర్డు నుంచి మంటలు లేచాయి. అది చూసి పేరంటానికి వచ్చినవారు భయభ్రాంతులై ఒకరి నొకరు తోసుకుంటూ మేడమెట్లమీదినుండి క్రిందికి దిగిపోసాగారు. ఆ తొక్కిడిలో మొత్తం 8 మంది మరణించారు.

వీరిలో ఒక మధ్య వయస్కురాలు, ఒక బాలుడు, ఆరుగురు బాలికలు ఉన్నారు. వీరంతా 12 ఏళ్ళ లోపు వారు.

పేరం నానికి వచ్చిన వారు పిల్లలు, పెద్దలు అంతా కలిసి 150 మంది దాకా వున్నారు.

రాష్ట్రానికి కిరోసిన్, డీసెల్ కోటా పెంపు

హైదరాబాదు,జనవరి 7:— రాష్ట్రానికి కిరోసిన్, డీసెల్ కోటా పెరిగింది. కిరోసిన్ నవంబరులో 31870 కిలోలీటర్లు, డిసెంబర్‌కు 35473 కిలో లీటర్లు, 1981 జనవరికి 38,293 కిలో లీటర్లకు కోటా పెంచబడింది. ఇందువల్ల నిమయదారులకు యిచ్చే కిరోసిన్‌ని కొంత పెంచే విషయం పరిశీలించగలమని సౌరవర్గ, కార్మిక శాఖల మంత్రి శ్రీ జి. వెంకటస్వామి బుధవారం ఉదయం ఇక్కడ నవిలాయంలో పత్రికా ప్రతినిధులతో మాట్లాడుతూ చెప్పారు.

డీసెల్ కోటా నవంబరులో 68055 కిలో లీటర్లు కాగా, ఇప్పుడు అది 81,070 కిలో లీటర్లకు పెంచబడింది శ్రీ వెంకటస్వామి తెల్పారు.

బియ్యం ధరలు తగ్గుముఖం పట్టేటట్లు అయిన పేర్కొన్నారు. అవసరాల తదితర నిత్యావసర వస్తువుల టోకు ధరలు తగ్గిన మేరకు, చిల్లర ధర తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని కేంద్రాన్ని, రాష్ట్ర ప్రభుత్వం అధికారాలు యివ్వవలసిందిగా కోరనున్నట్లు శ్రీ వెంకటస్వామి తెలిపారు.

కాయధాన్యాల ధరలు కూడా తగ్గుముఖం పట్టినట్లు అయిన తెల్పారు. హోటల్ ధరలు గురించి శ్రీ వెంకటస్వామి ప్రస్తావించి, జిల్లాల్లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలు అమలు చేస్తున్నప్పటికీ, హోటళ్ల వారు పూర్వపు నాణ్యత, ఆకృతి తగ్గిస్తున్నట్లు తమకు ఫిర్యాదులు వచ్చాయని తెల్పారు. నాణ్యత, పరిమాణం తగ్గించరాదని ఆయన హోటళ్ల వారిని హెచ్చరించారు.

రేషన్ దుకాణాల వారు తమ కోటా పొందడానికి లంచాలు యివ్వవలసివస్తుందని ఆరోపణలు వచ్చాయని, ఇటువంటి చర్యలకు పాల్పడే అధికారులను గట్టిగా దండించడం జరుగుతుందని శ్రీ వెంకటస్వామి హెచ్చరించారు.

భారత ప్రభుత్వ ఆహార వాణిజ్య సంస్థలో బియ్యం విడుదలకు డబ్బు వసూలు చేస్తుండగా పట్టుబడిన సిబ్బందిపై చర్యలు గైకొనబడినవిగా ఆ సంస్థకు ప్రాంతీయుడు శ్రీ వెంకటస్వామి చెప్పారు. ఆ సంస్థకు చెందిన ముగ్గురు ఉద్యోగులను ఇటీవల విభాగ విభాగం వారు పట్టుకున్నారు.

అవసరాన్ని అంతమొందించే పరకు రాయితీ పెంచుతానని శ్రీ వెంకటస్వామి స్పష్టం చేశారు. అధికారులు వ్యాపారుల వద్ద లంచాలు తీసుకోవడం వల్లనే కొన్ని వస్తువుల ధరలు పెరుగుతున్నట్లు తమకు అనేక ఫిర్యాదులు వచ్చాయని శ్రీ వెంకటస్వామి ఒక ప్రశ్నకు బదులు చెప్పారు.

మాజీమంత్రి నారాయణరెడ్డి కాలధర్మం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, జనవరి 7: మాజీమంత్రి శ్రీ కె. వి. నారాయణరెడ్డి ఇక్కడ బుధవారం ఉదయం గుండెపోటుతో మరణించారు. ఆయన వయస్సు 58 ఏళ్ళు.

ఆయనకు భార్య, ముగ్గురు కుమార్తెలు, ఒక కుమారుడు వున్నారు. విదేశాలలో వున్న ఇద్దరు కుమార్తెలు, కుమారుడు శుక్రవారం ఉదయం ఇక్కడికి చేరుకుంటారు. శుక్రవారం సాయంత్రం అంత్యక్రియలు జరుగుతాయి.

ఉస్మానియా విశ్వవిద్యాలయంలో అధ్యాపకుడుగాజీవితం ప్రారంభించిన శ్రీనారాయణరెడ్డి రాజకీయాలలో చేరి, పూర్వపు హైదరాబాద్ సంస్థానం శాసనసభకు స్వతంత్రంగా పోటీచేసి గెలిచారు. ఆయన బ్రహ్మానందరెడ్డి నాయకత్వంలోని మంత్రివర్గంలో ఎగుమతుల అభివృద్ధిశాఖ మంత్రిగా పనిచారు.

ముఖ్యమంత్రి సంతాపం

వివిధ హోదాలలో రాష్ట్రానికి గుర్తింపు తెచ్చిన శ్రీ నారాయణరెడ్డి మృతికి తన మంచి సహితులు, సహచరులు కోల్పోయినట్లు ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య ఒక సంతాప సందేశంలో ఆవేదన ప్రకటించారు.

సింగరేణిగనులవంస్థ అధికారి వివరణ

హైదరాబాదు, జనవరి 7: సింగరేణి గనుల నిర్వహణాపైన చెయిర్మన్ పైన చేయబడిన ఆరోపణలు నిరాధారమని కంపెనీ ప్రతినిధి చెప్పారు.

"ఫైళ్ళు తరచు ఆడిట్ చేయబడుతాయి. కంపెనీల శాసనం ప్రకారం ఇది జరుగుతుంది. ఎ. జి. కార్యాలయం ఆడిటర్లు కూడా తనిఖీ చేస్తారు. ఈ ఫైళ్ళు ఏ అధికారి వద్ద వుండవు. అన్నీ అయా సెక్షన్ల లోనే వుం టాయి. అక్కడ్నుంచి ముందుగా నిర్ణయించబడుతాయి. దిగుమతి సామగ్రి విషయంలో జాప్యం వంటి అవరోధాలు బొగ్గు పరిశ్రమకు క్రొత్తకాదు. అటువంటప్పుడు యాజమాన్యం ఏమీ చెయ్యలేదు. పారిశ్రామిక శాంతి ఎప్పుడు భగ్నమవడం అనేది జరుగవ పోవచ్చు. అయినా ఉత్పత్తి పెంపుదలకు కృషి జరుగుతూనే వుంటుంది. బొగ్గు ఉత్పత్తిలో రికార్డు సాధిస్తున్న తరుణంలో ఇలాంటి ఆరోపణ రావడం నిరుత్సాహం కలిగిస్తున్నది. ఆర్థిక విభాగంలో అవసరపు అధికారుల నియామకం అవసరపు పని భారం మోయడానికేవనిగుర్తించాలి. ఫైనాన్స్, అకౌంట్సు ప్రధాన అధికారే ఇప్పటికే ఆ శాఖపై పర్యవేక్షణాధికారులు కలిగివున్నారు. నియామకాలు, తొలగింపులు నిర్వహణ సౌలభ్యం దృష్ట్యా జరుగుతాయి" అని వివరించారు.

కళాదర్శన్

"ఈ చాలిచాలని లంబాలతో ఎలా బతకాలో తేలిడం లేదోయ్!"

ఖైదీల కళ్లు పోగొట్టిన సంఘటనపై సి. బి. ఐ. దర్యాప్తుకు ఉత్తర్వు

న్యూఢిల్లీ, జనవరి 7: బీహార్‌లోని భగల్పూర్ జైలులో, విచారణలోవున్న 31 మంది ఖైదీల కళ్లను పోలీసులు పొగొట్టారనే ఆరోపణను గురించి సి.బి.ఐ. దర్యాప్తుకు ఉత్తర్వు చేశామని దేశీయాంగమంత్రి శ్రీ జాయిల్‌సింగ్ చెప్పారు.

బీహార్ ముఖ్యమంత్రి డా. జగన్నాథమిశ్రా నిన్న తమను కలుసుకొని, త్వరగా సి.బి.ఐ.చే దర్యాప్తు జరిపించమని కోరారని శ్రీ జాయిల్ సింగ్ పి.టి.ఐ.కి చెప్పారు.

కొందరు ఖైదీలకు 1979 అక్టోబరులోనే కళ్లు పోగొట్టారు.

జైలులో ఖైదీలను పోలీసులు అందులు గావించిన విషయాన్ని 1980 నవంబరులో కొన్ని పత్రికలు వెల్లడించాయి. దరిమిలా పార్లమెంటు పోలీసుల ఈ అత్యాచారాన్ని తీవ్ర విషయంగా పరిగణించింది. కొందరు పోలీసు అధికారులను, పోలీసులను సస్పెండ్ చేయడం జరిగింది. ప్రధాని శ్రీమతిఇందిరా గాంధి కళ్లు పోయిన ఖైదీలకు నగదు గ్రాంట్లు యిప్పించారు. సుప్రీం కోర్టు వైద్య సహాయానికి ఉత్తర్వు చేసింది.

ఆస్సాంపై తిరిగి చర్చలు: జాయిల్ సింగ్ ఆశాభావం

ఇంఫాల్, జనవరి 7: మణిపూర్ పక్ష సంపర్కశాఖ సహాయ మంత్రి శ్రీ కృష్ణసింగ్, శాసనసభ్యుడు శ్రీ ఎం. కుమార్‌సింగ్ కాంగ్రెస్ (ఐ) లో చేరారు.

నాయకులు సందేశాలు పంపారని, వారిని కలుసుకునేందుకు యిష్టపడుతున్నానని పదే పదే వారికి తెలియజేశానని శ్రీ జాయిల్ సింగ్ చెప్పారు.

అస్సాం సమస్యపై కేంద్రానికి, ఉద్యమ నాయకులమధ్య సంప్రతింపులకు లక్నోలో మధ్యలో అంతరాయం కలిగింది.

డిశంబర్ 24 న రాజ్యసభలో ప్రకటన చేస్తూ ఉద్యమ నాయకులను సంప్రతింపులకు ఆహ్వానించానని, గనుక వాతావరణ కంగా వారికి మళ్లీ ఆహ్వానం పంప నవసరం లేదని, ఉభయులకు అనుకూలమైన తేదీ నిర్ణయింపబడిన తరువాత అస్సాం అఖిల విద్యార్థి యూనియన్, గణ సంగ్రామ పరిషత్ నాయకులను చర్చలకు లోడ్కానివచ్చే బాధ్యతను రాజ్యసభలో ఇండిపెండెంట్ సభ్యుడు తీసుకున్నారని దేశీయాంగ మంత్రి చెప్పారు.

సంప్రతింపులు త్రైపాక్షికంగా జరుగుతాయా లేక, తనకు, అస్సాం నాయకులకు మధ్య నేరుగా సంప్రతింపులు జరుగుతాయని, అయితే సంప్రతింపుల ఫలితాలను ప్రతిపక్ష నాయకులకు కూడా చెబుతామని శ్రీ జాయిల్‌సింగ్ అన్నారు.

ఆందోళనను విరమించాలని ముందు షరతుగా తాము కోరడం లేదని, అయితే వారు ఆందోళనను విరమిస్తే రాము హర్షిస్తామని, ప్రభుత్వము కూడా పరిస్థితిని ఎదుర్కోవడానికు తీసుకున్న చర్యలను తొలగించుకోవడం వీలవుతుందని, తద్వారా నియాంశాలు అవుతాయని దేశీయాంగ మంత్రి అన్నారు.

ఆందోళన ఎందుకు? అనే విషయమై అస్సాం ప్రజలు ఆత్మ విమర్శ చేసుకోవాలని ఆయన అన్నారు.

విదేశీయులను గుర్తించాలని, వారిపేర్లను వోటర్ల జాబితా నుండి తొలగించి, వారిని రాష్ట్రం నుండి పంపివేయాలని, ప్రభుత్వం సూత్రప్రాయంగా అంగీకరించిందని,అయితే యిందుకు అనుసరించవలసిన పద్ధతులను మాత్రమే రూపొందించవలసి వుందని, సంప్రతింపులు తిరిగి ప్రారంభమైనవే యుంది సాధ్యమని దేశీయాంగ మంత్రి చెప్పారు.

1967 ను ప్రాతిపదికి ఎంచర్సరంగా అంగీకరించేందుకు కేంద్రము ఇష్టపడుటము లేదనే వార్తల గురించి అడుగగా, అలాంటి ప్రతిపాదనేదీ లేదని ఆయన అన్నారు. అభరి విగత సంప్రతింపులు జరిగినప్పుడు 1971 తరువాత అస్సాంలో ప్రవేశించిన వారిని సంపివేసేందుకు ప్రభుత్వం అంగీకరించిందని, 1961 కి ముందు వచ్చినవారిని అస్సాంలో వుండనిచ్చేందుకు ఉద్యమ నాయకులు అంగీకరించాలని ఆయన చెప్పారు. 1971 తరువాత వచ్చిన వారిని దేశం నుండి పంపివేయడం సాధ్యం కాదు కనుక వారిని యితర రాష్ట్రాలకు పంపడానికి కూడా ప్రభుత్వం అంగీకరించిందని, 1971 ప్రాతిపదికి సంవత్సరంగా విదేశీయులను గుర్తించే పనిని ప్రారంభించేందుకు ప్రభుత్వం పూనుకుంటుందని, అయితే అంతకంటే ముందు సంవత్సరాన్ని ప్రాతిపదికగా తీసుకునేందుకు అవకాశాలు వున్నాయా? వుంటే ఏ మేరకు వెనక్కు వెళ్ళవచ్చు అనే విషయాలే చర్చ నీయాంశాలు అవుతాయని దేశీయాంగ మంత్రి అన్నారు.

బాంగ్లా వైఖరి: బి రేంద్ర విమర్శ

న్యూఢిల్లీ, జనవరి 4: గాలికాలంలో గంగానదిలో నీటి ప్రవాహాన్ని పెంచే మార్గాలను కనుగొనే విషయంలో సమాధానానికి రాని వైఖరిని బంగ్లాదేశ్ ప్రదర్శిస్తుందటం పట్ల కేంద్ర వ్యవసాయ, ఇరిగేషన్‌శాఖల మంత్రి శ్రీ రావు బిరేంద్రసింగ్ తీవ్ర ఆశాభంగాన్ని వెల్లడించారు.

ఫరక్కా వద్ద గంగాజలాల వంపిణీ, లీన్ సీజన్ (గాలికాలం)లో గంగానదిలో ప్రవాహాన్ని పెంచడంపై 1977 లో భారత, బాంగ్లాదేశ్ కుదుర్చుకున్న ఒప్పందాన్ని సమీక్షించేందుకు ప్రభుత్వస్థాయిలో యిక్కడ జరిగే మూడు రోజుల సమావేశాన్ని ప్రారంభిస్తూ, బాంగ్లాదేశ్ వాదాలు కొని చూస్తే ఒప్పందంలో పేర్కొన్న బడిన మూడేండ్ల కాలంలో సమష్టిగా అంగీకృత పరిష్కారానికి వచ్చే వుద్దేశము బాంగ్లాదేశ్‌కు లేనట్లు కనిపిస్తుందని శ్రీ రావు బిరేంద్రసింగ్ విమర్శించారు.

ఇ. సి. ఐ. ఎల్. లాకౌట్

హైదరాబాదు, జనవరి 7: ఎలక్ట్రానిక్స్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా [ఇ. సి. ఐ. ఎల్.] 8వ తేదీ నుంచి ధ్యాక్షర్లీని, జంటనగరాలలోని శాఖలను లాకౌట్ చేస్తున్నట్లు ప్రకటించింది. సమ్మె సాగిస్తున్న కార్మికులు దవర్యవస్థ చర్యలకు దిగడమే ఇందుకు కారణమని తెలిపింది. ఈ లాకౌట్ మళ్ళీ ఉత్తర్వులు వెలువడే వరకు అమలులో వుంటుంది. అంటే భద్రత, సరఫరాలు, జల—విద్యుచ్ఛక్తి, వైద్యసౌకర్యాల సిబ్బందికి ఇది వర్తించదు.

నగరంలో పోర్టరు పోట్ల బస్సులలో ఎక్కువ లగేజీలుంటే సమ్మెదారులు దవర్యవస్థానికి దిగబట్టు యాజమాన్యం వివరించింది. సుమారు 30 మంది గాయాలు అయినట్లు పేర్కొన్నది. నూజివీడు పరిశ్రమలు నిర్మాణ "అక్రమ సమ్మె" నిలుచుటమన్న నిబంధనే తిరిగి పనులు సాగడం గురించి ప్రకటన వెలువడగలదని స్పష్టం చేసింది.

మహబూబ్‌నగర్ జిల్లా దేవులపల్లెవద్ద జూరాల ప్రాజక్టుకు మంగళవారం సాయంకాలం ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య శంకుస్థాపన చేసిన దృశ్యం. కేంద్ర రైల్వే ఉప మంత్రి శ్రీ మల్లి భార్జున్‌ను, రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖా మంత్రి శ్రీ జి. వి. సుధాకరరావును, శాసన సభ్యుడు శ్రీ పమరసింహారెడ్డినికూడా చూడవచ్చు.

తమిళ సినిమా ప్రదర్శన నిలిపివేస్తూ హైకోర్టు ఉత్తర్వు

మద్రాసు, జనవరి 7 :

భారత్ మీడియా కార్పొరేషన్, దాని ఏజెంట్లు డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబిటర్లు "కలాట్టా ఎక్స్‌ప్రెస్" తమిళ ఫీచర్లను దేశంలో ఎక్కడా ప్రదర్శించ రాదంటూ మద్రాసు హైకోర్టు తాత్కాలిక ఇంజంక్షన్ ఉత్తర్వును జారీ చేసింది.

తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్ వేసిన సివిల్ దావాను పురస్కరించుకొని హైకోర్టు ఈ ఉత్తర్వును జారీ చేసింది.

బస్సు ప్రమాదంలో గుర్తింపబడని శవాలు

చిత్తూరు, జనవరి 7 :

తిరుపతి వద్ద మంగళవారం జరిగిన బస్సు ప్రమాదంలో మరణించినవారి మృత దేహాలలో అయిదింటిని ఇంకా ఎవరూ గుర్తించలేదు. వీటిలో ఇద్దరు పురుషులు, ఒక స్త్రీ, ఇద్దరు పిల్లల శవాలు ఉన్నాయి. 50 అడుగులలోతున్న పదడుగులనీరున్న లోయలో బస్సు పడిపోగా 9 మంది మరణించిన సంగతి పాఠకులకు విదితమే. గాయపడ్డ 30 మందిని ఆసుపత్రిలో చేర్చారు. వారిలో బస్సు డ్రయివరుకూడా ఉన్నాడు.

లిబియా రాయబారి బహిష్కరణ

నోవాక్‌షాట్ (మారిటేనియా), జనవరి 7:

మారిటేనియా లిబియా రాయబారిని, మరో యిద్దరు దవుత్య ప్రతినిధులను దేశం నుండి బహిష్కరించింది.

వారిని అవాంఛనీయులుగా ప్రకటిస్తూ, దేశం నుండి వెళ్లిపోవలసిందిగా డిశంబరు 30 న మారిటేనియా ఉత్తర్వు చేసింది.

పాఠశాల విద్యార్థుల అల్లర్లను అసరాగా తీసుకొని లిబియా మారిటేనియా ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కృషి చేస్తోందని లిబియా ఆరోపించింది.

బస్సు ప్రమాదం

పూనే, జనవరి 7:

ఒక ప్రైవేట్ మినీ బస్సు బొంబాయి—బెంగుళూరు మార్గంలో ఖండాలా వద్ద కాలువలో పడగా ఇద్దరు మరణించారు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాదు, జనవరి 7:

హైదరాబాదు మార్కెట్‌లో ధరలు ఈవిధంగా ఉన్నాయి:

బియ్యం క్వింటాలు:		
సాంబారు(కొత్త) 2వరకం	రు.	235.00
(పాత) 1వరకం	రు.	290.00
జొన్నలు —		
పచ్చి	రు.	113.00
తెల్లని	రు.	180.00
మొక్కజొన్న	రు.	114.00
రాగులు	రు.	116.00
సజ్జలు	రు.	116.00
గోధుమ బన్సీ	రు.	240.00
పర్భతి	రు.	200.00
పెసలు	రు.	300.00
కందులు	రు.	260.00
పెసర్లు	రు.	500.00
ఉలవలు	రు.	165.00
వేరుశనగ పప్పు రకం	రు.	300.00
పొడుగు రకం	—	—
ఆముదాలు	రు.	305.00
నువ్వులు	రు.	650.00
ఉల్లిపాయలు	రు.	65.00
మిర్చి మేలురకం	రు.	630.00
పిట్టరకం	రు.	430.00
చింతపండు	రు.	630.00
ధనియాలు	రు.	425.00
బెల్లం [అనకాపల్లి]రకం	రు.	320.00
కూరగాయల మార్కెట్: —		
ఆలుగడ్డలు	రు.	13.00
టమోటోలు	రు.	8.00
బెండకాయలు	రు.	15.00
వంకాయలు	రు.	12.00
పచ్చిమిర్చి	రు.	15.00

గీసేవాడిదే చెట్టు సిద్ధాంతంపై ఎక్సైజ్ విధానరూపకల్పన

హైదరాబాద్, జనవరి 7 :

గీతపనివారు అభివృద్ధి చెంది 'గీసే వారిదే చెట్టు సిద్ధాంతం సంపూర్ణంగా అమలు జరిగే విధంగా ఎక్సైజ్ విధానాన్ని రూపొందించే విషయమై ప్రభుత్వం యోచిస్తున్నది.

వెనుకబడిన తరగతులు, దళిత వర్గాలకు చెందిన గీత పనివారిని కాంట్రాక్టర్ల దోపిడీ నుంచి రక్షించి వారి జీవన పరిస్థితులను మెరుగు పరచాలని, వారి వృత్తికి, జీవితాలకు భద్రత కల్పించాలని ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉంది.

గీత పనివారి అభివృద్ధిని దృష్టిలో పెట్టుకుని రాష్ట్ర గీత కార్మికుల సంక్షేమ సమస్యా పునరుద్ధరించాలని వారికి వివిధ సౌకర్యాలు కల్పించాలని ప్రభుత్వం యోచిస్తున్నట్లు తెలిసింది.

ఇదికాకుండా గీత కార్మికులకు ప్రత్యేక బీమా పథకాన్ని ప్రవేశ పెట్టే విషయమై ప్రభుత్వం చురుకుగా ప్రయత్నాలు చేస్తున్నది.

కాగితం, అపుష్టధాలు వగైరా పరిశ్రమలకు కావలసిన ఆల్కాహాల్ రాష్ట్ర ప్రభుత్వానికి మహారాష్ట్ర, తమిళనాడు నుండి సరఫరా అయ్యేది. కానీ మహారాష్ట్రలో శ్రీ ఎ ఆర్ అంతూలే ముఖ్యమంత్రి అయిన తరువాత ఆల్కాహాలు సరఫరాపై ఆదుపులు అధికమైనాయి. ఇంతకుముందు లాగా ఆల్కాహాలు త్వరగా సరఫరా కావడం లేదు.

ప్రభుత్వం దగ్గర నుంచి అనుమతి పత్రాలు పొందివున్నవారు తమిళనాడు నుంచి సరఫరా ఆల్కాహాలును కొనడానికి వీలుండేది. కానీ అరాష్ట్రం నుంచి కూడా ఈవిధానంపై ఆదుపులు విధించారు.

ఈ కారణంగా రాష్ట్రంలోని పరిశ్రమలకు ప్రభుత్వం ఆల్కాహాల్ సరఫరా చేయలేక పోతోంది. ఈ సరఫరాను యథాప్రకారం సజావుగా కొనసాగించేవిషయమై రాష్ట్ర ప్రభుత్వం ఆ రెండు రాష్ట్రాల ప్రభుత్వాలతో ఉత్తర ప్రత్యుత్తరాలు జరుపుతోంది.

ఆల్కాహాల్ వాడడానికి ప్రత్యామ్నాయంగా మొలాసెస్ వాడుతున్నారు. కాని మొలాసెస్‌ను ఎరువులలో కలపడం, దొంగ రవాణాచేయడం వంటి అక్రమాలు జోరుగా సాగిపోతున్నాయి.

ఈ అక్రమాలను అరికట్టడానికి ప్రతి ఖండపూరి పరిశ్రమ దగ్గర ఎక్సైజ్ కానిస్టేబుళ్లను కాపలి ఉంచారు. ఎక్సైజ్ కమిషనర్ ఈ పరిశ్రమలను సందర్శించి ఏయే ప్రాంతాలలో అక్రమాలు జరుగుతున్నాయో దర్యాప్తు చేసి ఆ ప్రాంతాలలో కాపలాను పటిష్టవంతం చేశారు.

ఏయే పరిశ్రమలు ఆల్కాహాల్ కొరతవల్ల మూతపడే స్థితికి వచ్చాయో ఆల్కాహాల్ సరఫరాలో ఏ పరిశ్రమలకు ప్రాధాన్యం ఇవ్వాలో జాబితా తయారుచేయవలసిందిగా పరిశ్రమల శాఖ కార్యదర్శిని ఆదేశించినట్లు తెలిసింది.

ఆల్కాహాల్ సరఫరా కానందువల్ల కొన్ని అపుష్టధాల పరిశ్రమలు కాగితం పరిశ్రమలు తమ సిబ్బందిని ఉద్యోగాలనుంచి తొలగించడం మరికొన్ని మూతపడే పరిస్థితికి రావడం వంటి పరిస్థితులు ఏర్పడుతున్నవి.

ప్రభుత్వం ఈ సమస్యలను తీవ్రంగా పరిశీలించి, ఆల్కాహాల్ సరఫరాను క్రమపద్ధం చేయడానికి చర్యలు తీసుకొంటున్నది.

(హిం. స.)

బి. జె. పి. మద్దతుతో అస్సాం సమస్య మరీ జటిలం: పెండేకంటి

తెనాలి, జనవరి 7:

అస్సాం ఆందోళనకు భారతీయ జనతా పార్టీ బహిరంగంగా మద్దతు ప్రకటించడంతో అసలే జటిలమైన అస్సాం సమస్య మరింత జటిలమైందని కేంద్ర దేశీయాంగశాఖమాజీ మంత్రి శ్రీ పెండేకంటి వెంకటసుబ్బయ్య అన్నారు.

కేంద్రమంత్రిగా ఇక్కడకు ఆయన మొదటి పర్యాయం వచ్చిన సందర్భంగా పట్టణ ఇంకాం. చేసిన సన్మానానికి గత శనివారం సమాధానం ఇస్తూ, శాంతియుత వాతావరణంలో సామరస్య పూర్వకంగా చర్చల ద్వారా కేంద్రం సమస్యను పరిష్కరించడానికి శాయశక్తులా కృషిచేస్తున్న తరుణంలో బి. జె. పి. ప్రథమ మహా సభలకి ఆ ఉద్యమానికిబహిరంగంగా మద్దతు ప్రకటించడంతప్పదన్నారు.

భారతీయ జనతా పార్టీ జాతీయ స్థాయి పార్టీగా పెరగలేదని, ఉత్తరాదిన కొన్ని రాష్ట్రాలకు మాత్రమే దాని పలుకుబడి పరిమితమై ఉందని ఆయన అన్నారు. ప్రతిచోటా ఆందోళనలు ప్రారంభించాలని బి. జె. పి. ప్రయత్నిస్తోందని ఆరోపించారు. ఇప్పటి బి. జె. పి. కి పూర్వపు జనసంఘానికి పేరుతప్ప మరేదీ లేదని ప్రజలకు తెలుసు నన్నారు.

జనతాపార్టీలో భాగంగా 1977 ఎన్నికలలో మెజారిటీ సంపాదించిన 2వ్వరసంవత్సరాలలో దాని బరువులో అదే కృంగిపోయిందన్నారు.

ఇరుగుదేశాలలో అంతరంగికంగా అస్థిరతను సృష్టించేందుకు, విదేశాలు రెచ్చగొట్టేందుకు సంపన్న దేశాలు ప్రయత్నిస్తున్నాయన్నారు. మార్కెట్లు సంపాదించేందుకు నాటోలోనాటికి తగాదాలు పెడుతున్నారన్నారు. బరుగుదేశాలలోనే యుద్ధాలు, తగాదాలు ఎక్కువరావడమే ఇందుకు విదర్శన మన్నారు. నీటిరో భారత్ చిక్కుకోక పోవడం భారతదేశం అదృష్టమని, అందుకు కీ. శే. జవహర్‌లాల్ నెహ్రూ విబంధ విధానం ప్రతిపదికగా రూపొందించిన విదేశీ విధానమే నన్నారు.

అస్సాం లోని విదేశీయులను ఒక్కరోజులో తరిమేయడం కష్టం అని ఆందోళనకారులు కొంత సానుభూతి ప్రదర్శించాలని అన్నారు.

సభకు రాష్ట్రగృహనిర్మాణ శాఖ మంత్రి శ్రీ కె. రోశయ్య అధ్యక్షత వహించి ప్రసంగిస్తూ, కొన్ని స్వార్థపరశక్తులు దేశంలో అస్థిరత్వాన్ని గందరగోళాన్ని సృష్టించేందుకు సర్వదా కృషి చేస్తున్నాయని, ఇటీవల పెద్దలనేవారు కూడా తీరిలో కలవడం విచారకరమన్నారు.

దేశంలో అణు విద్యుత్ ఉత్పత్తి

బొంబాయి, జనవరి 7 :

ఈ శతాబ్దం ఆఖరుకు దేశంలో 10,000 మెగావాట్ల అణు విద్యుచ్ఛక్తి ఉత్పత్తి కాగలదు. దేశంలో ప్రస్తుతం వున్న అణు విద్యుచ్ఛక్తి ఉత్పాదక శక్తి 1700మెగావాట్లు.

శతాబ్దం ఆఖరుకు దాదాపు 13000 టన్నుల భారజలాన్ని ఉత్పత్తి చేయగలిగే కూడా సన్నాహాలు జరుగుతున్నాయి.

బరోడా భార జల కర్మాగారం నందర్శించిన పత్రికా విలేకరులకు భారజలం ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ ఎస్. శ్రీనివాసన్ ఈ విషయం తెలియ జేశారు.

దేశంలో ఇప్పుడు అన్ని రకాల విద్యుచ్ఛక్తి కలిపి 30వేల మెగావాట్ల విద్యుచ్ఛక్తి ఉత్పత్తి అవుతున్నది.

— — : o : —

లక్నో, జనవరి 7:

ఉత్తర ప్రదేశ్‌లో చలిగాడ్పులకు మొత్తం 46 మంది చనిపోయారు.

బి. జె. పి. మద్దతుతో అస్సాం సమస్య మరీ జటిలం: పెండేకంటి

"మినీ ఇండియా"

బాన్, జనవరి 7 :

పశ్చిమ జర్మనీలో నార్త్‌రైన్ వెస్ట్‌ఫేలియారాష్ట్రం రాజధాని డస్సెల్‌డార్ఫ్‌నగరం "మినీ ఇండియా" గా రూపొందుతోంది.

పశ్చిమ జర్మనీలో భారతీయుల వర్తక వాణిజ్యాలకు ఆ నగరం ఒక కేంద్రంగా అభివృద్ధి చెందింది. ఈ దేశంలోని 116 భారతీయ కంపెనీలో చాలా వరకు ఈ నగరంలోనో దాని పరిసరాలలోనో ఏర్పాటైనాయి. పశ్చిమ జర్మనీలో 20 వేలమంది భారతీయులలో మూడో వంతు (6230) నార్త్ రైన్‌వెస్ట్ ఫేలియా రాష్ట్రంలోనే నివసిస్తున్నారు. ఫ్రాంక్‌ఫర్ట్‌లో 3930 మంది. స్టుట్‌గార్ట్‌లో 2800 మంది, మ్యూనిచ్‌లో 1950 మంది, హానోవర్‌లో 1300 మంది, హాంబర్గ్‌లో 1230 మంది, బెర్లిన్‌లో 1110 మంది భారతీయులు నివసిస్తున్నారు.

పశ్చిమ జర్మనీలో ఉంటున్న 20 వేల మంది భారతీయులలో 4300 మంది స్త్రీలు. 2000 మంది బాల బాలికలు. మిగతా 6100 మంది భారతీయులు జర్మన్ కంపెనీలో పని చేస్తున్నారు.

భారత్‌లో నివసిస్తున్న జర్మనీ 1400 మంది అని ఇండో—జర్మన్ వాణిజ్య మండలి సర్వేలో తేలింది. భారతీయ పరిశ్రమలలో ఉత్పాదక ప్రతిపదికన పని చేస్తున్న జర్మనులు 75 శాతం ఉండరు. వీరిలో చాలా మంది బొంబాయిలో ఉంటున్నారు.

కేరళకు ఎంత బాకీ?

త్రివేంద్రం, జనవరి 7 :

గత నవంబరు వరకూ అయిన రు. 7.70 కోట్ల బకాయిలు పూర్తిగా చెల్లించకపోతే విద్యుచ్ఛక్తి సరఫరా నిలిపి వేయవలసి వస్తుందని కేరళ ప్రభుత్వం కర్ణాటక రాష్ట్ర ప్రభుత్వాన్ని హెచ్చరించింది.

బకాయిలు చెల్లించని కారణంగా గత ఆదివారం నుంచి విద్యుచ్ఛక్తి సరఫరా సగానికి తగ్గించడం జరిగిందని కేరళ విద్యుచ్ఛక్తి శాఖామంత్రి ఆర్. బాలకృష్ణపిళ్లే విలేకరుల గోష్ఠిలో చెప్పారు.

అయితే కేరళ నుంచి ఆయా రాష్ట్రాలకి అందిన విద్యుచ్ఛక్తిగాను చెల్లించవలసిన మొత్తం ఏడు లక్షల రూపాయలు మాత్రమేనని, ఏడు కోట్లు కాదని కర్ణాటక ఆర్థిక మంత్రి శ్రీ వీరప్ప మొయిలి బెంగుళూరులో విలేకరుల గోష్ఠిలో వ్యక్తం చేశారు.

తాను త్రివేండం వెళ్ళి కేరళ మంత్రులతో ఈ విషయం గురించి చర్చించగలమని ఇదేమంత పెద్ద సమస్య కాదని శ్రీ మొయిలి అన్నారు.

సభలు-సమావేశాలు

సాయంత్రం 6.30 గంటలకు రవీంద్ర భారతిలో వియత్నాంబృందం వారి వృత్య, సంగీత కార్యక్రమం. టూరిజం మంత్రి శ్రీ దామోదరం మునుస్వామి ముఖ్య అతిథి.

* * *

తెలంగాణా ఎన్. జి. వో. ల యూనియన్ వారు కైరతాబాద్‌లోణిపోర్టు, భవనాలశాఖ కార్యాలయంలో సాయంత్రం 5.30గంటలకు రోడ్డు, భవనాలశాఖమంత్రి శ్రీ దివికొండయ్య చౌదరిని సత్కరిస్తారు. యూనియన్ అధ్యక్షుడు శ్రీ బి. స్వామినాథన్ సభకుఅధ్యక్షత వహిస్తారు.

* * *

సాయంత్రం 5 గంటలకు సిద్దిక్ నగర్‌లో కమ్యూనిటీహాలు, బాల్వాడి కేంద్రానికి యునిసెఫ్ కమిటీఉపాధ్యక్షురాలు కుమారి జోన్ వాడ్డింగ్‌టన్ శంకుస్థాపన చేస్తారు. శ్రీనందీ ఎల్లయ్య/ ఎం. పి. సభకు అధ్యక్షత వహిస్తారు. పురపాలకశాఖ మంత్రి శ్రీమతి సరోజిని పుల్లారెడ్డి అధ్యక్షత వహిస్తారు.

జంటనగరాలలో సినిమాలు

తెలుగు : శ్రీవారిముచ్చట్లు— బసంత్ మీరా, ప్రశాంత్, శ్రీదేవి, సత్యం. పండంటి జీవితం—తారకరామ, విమల్ 70, అంజలి, శ్రీరమణ. బంగారుబాబు— ప్రభాత్ 35, కమల్, రామ్, పిరడైజ్, శ్యామ్. నాగమల్లి—సుభాష్. అల్లరిబావ—సంధ్య 70, శ్రీకృష్ణచిత్రమందిర్, సర్దార్ పాపారాయుడు—సంగం, రాజేశ్వర్. మూగకుమాట—స్వీట్ వెంకటేశ, అజంతా. గోపాలరావుగారి అమ్మాయి సుదర్శన్ 35. మానవుడు మహనీయుడు—సాగర్. శుభోదయం — సుదర్శన్ 70. వంశవృక్షం—శాంతి. స్వప్న— టిమహల్. శివశక్తి—చిత్రాణి. మొగుడుకావాలి— నర్తకి. కటకటాల రుద్రయ్య—అలంకార్. పెళ్ళి గోల—పెకెట్ఫిక్షరియాల—అప్సర.సౌందర్య—స్వామి. కోడలొస్తున్నారు జాగ్రత్త—జగత్. మజాత—బాలాజి.

హిందీ :ఖుప్‌సూ కా తరాజ—రామకృష్ణ 35, అల్కా, మంజు, స్కైలైన్. గృహప్రవేశ్—జమ్బుడ్. షాన్— సంతోష్, సూరజ్, ఆనంద్, అంబ, శోభన. హంగామా—రాయల్ ఆమర్—ఆశా. దో అవుర్ దోపాంచ్—మినర్వా. మాంగ్‌భరోసజనా—కిశోర్.విషాన—విక్రాంతి. జాదూగ్—నవ్‌రంగ్. దాదా— వెంకటరమణ. దోస్తానా—ప్రభాత్70, మనోహర్. రావ్:బలరామ్—ఫర్‌హాన్70.ఆన్‌తోఏనీరే— దిల్‌షాద్ దిల్‌దియా డర్‌దిలియా—అత. జిద్దీ—సుధా. మా— అశోక్. ముకద్దర్ కా సికందర్—నటరాజ. జానీ దుష్మన్— ప్రకాశ్. తోడిసీ బేవఫాయా—జియా. ఏ కైసా ఇన్‌సాఫ్—శ్రీష్ణ. జుగ్నూ — కల్పన. విస్టర్ నట్వర్‌లాల్—క్రిండాండ్.

ఇంగ్లీషు : బస్ కాసిల్స్— మిచిపాలెస్. ది ప్రైహూ లవ్‌డిమి—టివోలి. క్రియేటర్స్ ది వరల్డ్ ఫర్‌గాట్—షహీన్ 35. ది అదర్ సైడ్ ఆఫ్ మిడ్‌నైట్— సంగీత్. ది మాన్ ఫ్రంహాంగ్‌కాంగ్—అమరావతి. ది మెటియోర్—శ్రీనివాస. ఇన్‌ఫెక్షన్ ఎర్ — లిబర్టీ. ఏవ్ అండ్ నూపర్ ఏవ్— సప్పు35. సాటర్‌డే నైట్‌అవుట్—ప్లెడ్గింగ్, దలజెండ్ లవ్ నిగ్గర్ చార్లీ—ప్లాజా. ది నైకింగ్ హాకేమ్ ఫ్రంది సిల్—రామకృష్ణ—70.

మలయాళం :—నైట్ షెక్స్—లైట్‌హౌస్

ఉదయం సినిమాలు

తెలుగు : శ్రీవారి ముచ్చట్లు—విక్రాంతి. పెళ్ళిగోలా—సంధ్య70. ఆడది గడపదాటితే—సుదర్శన్70. ఋణశక్తి—శాంతి, అమరావతి. అక్కాచెల్లెలు—సుభాష్. శంకరాభరణం—సుదర్శన్ 35. సంపూర్ణ తీర్థయాత్ర—కిశోర్. మాభూమి—మనోహర్. రక్త బంధం—అశోక్. కార్తీకదీపం— వెంకటేశ. అల్లరి బావ—చిత్రాణి. జయసింహ—మీరా. నాగమల్లి—అంజలి. మహాబలుడు—బసంత్ భక్తతిరియాళ—రాజేశ్వర్, శ్రీరమణ. పిరాతి మన్య—బారాణి. ఇదాలోకం—మంజు. పాతాళభైరవి—పారడైజ్. ఇద్దరూ అసాధ్యులే—ప్రభాత్ 35. పాతాళమోహిని— అజంతా. రామాయణంలో పిడకలవేట— నర్తకి. శ్రీ పాండురంగ మహాత్యం — సంగం. జల్ మోహన్‌రంగ— వెంకటరమణ. బాగ్దాద్ గజదొంగ— శ్రీనివాస. మూవర్ మాన్— కల్పన. అమ్మమాట— శారద. నాయుడు బావ— కమల్.

హిందీ : మనోకామనా—సప్న. సాజన్ మేరే మై సాజన్‌కీ—రాయల్, ఆనంద్. ఇన్‌సాఫ్‌కా తరాజ—సంతోష్ 70.ఎక్‌బార్‌ఫిర్—సంగీత్. జహరీలాఇన్‌సాన్— మిని పాలస్. అప్‌తో ఐసే నలే—ప్రకాశ్.సేపాబాదా—జమ్బుడ్. రఫూ చక్కర్—షహీన్ 35. మేరీ సూరత్ తేరీ ఆంఖే—దిల్‌షాద్. కుందర్—నవ్‌రంగ్.

ఇంగ్లీషు : ది పాసేజ్—సంగీత్.

కరువు పనులపై మంత్రుల విమర్శ: ముఖ్యమంత్రి మందలింపు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, జనవరి 7 :

మహబూబ్‌నగర్ జిల్లాలో కరువు సహాయ కార్యక్రమాల నత్తనడక గురించి, అధికారుల ఆవాస్తవ నివేదికల గురించి కరువు పరిస్థితి సమీక్షా సమావేశంలో మంత్రులు, శాసన సభ్యులు తీవ్ర పదజాలంతో విమర్శలు చేయడంతో ముఖ్యమంత్రి జోక్యం చేసుకుని, మంత్రులను మందలించారు.

మంగళవారం జిల్లాపరిషత్తు హాలులో అధికార, అనధికారులు హాజరైన కరువు సమీక్షా సమావేశంలో రాష్ట్ర విద్యాశాఖ సహాయమంత్రి శ్రీ ఏం. శ్రీనివాసరావు మాట్లాడుతూ, ఇతర పద్దుల నిధులను మంచినీటి సౌకర్యం కల్పనకు మళ్లించాలని ప్రభుత్వ ఉత్తర్వులను జిల్లా అధికారులు పాటించడం లేదని ధిక్కారం చేశారు. గొట్టపు బావుల త్రవ్వకానికి నిధులున్నటికి జిల్లాలో ఒక్క బావి కూడా త్రవ్వించ లేదని ఆయన జిల్లాకలెక్టర్ వైపు చూస్తూ అన్నారు.

ముఖ్యమంత్రి శ్రీ అంజయ్య ఆగ్రహంతో దిగ్గున లేచి సభికుల కరతాళ ధ్వనులకు అంతరాయం కలిగిస్తూ "ఇవన్నీ మనలో మనం మాట్లాడుకోవచ్చు" ఇక్కడెందుకు? అని శ్రీ శ్రీనివాసరావును ప్రశ్నించారు. ఎన్ని గొట్టపు బావులు వేశారో చెప్పాలని కలెక్టర్‌ను ఆయన ఆదేశించారు. వంద బావులకు పైగా త్రవ్వినట్లు కలెక్టర్ శ్రీ నారాయణరావు చెప్పడంతో "వాస్తవాలు తెలుసుకోకుండా మాట్లాడరాదని ముఖ్యమంత్రి శ్రీ (శ్రీనివాసరావుతో గద్దింపు స్వరంలో అన్నారు. ఆ బావులు పాడవని, ఇప్పటికే ఉన్న బావులలో పూట పెంచడానికి ఏమీ చేయలేదనేది ఈన ఆరోపణని శ్రీ శ్రీనివాసరావు వివరించారు.

కరువు వాలకు గురైన రైతుల నుంచి అధికారులు నిర్బంధంగా భూమి శిస్తు వసూలు చేస్తున్నారని శాసనసభ్యుడు శ్రీ వెంకటేశ్వరరావు ఆరోపించగా, శిస్తు వసూలు చేయరాదని ఆర్. డి. వోలు, తహసీల్దార్లకు ఆదేశాలు పంపామని కలెక్టర్ చెప్పారు. కలెక్టర్ ప్రకటన నిజం కాదని, ప్రజల్ని వేధించి వసూలు, రుణాల బకాయిల వసూలు చేస్తున్నారని శాసనసభ్యులు శ్రీ కె. వీరారెడ్డి శ్రీ నమిలి సింహారెడ్డి చెప్పారు.

భూమిశిస్తు, వ్యవసాయాభివృద్ధి బ్యాంకు అప్పు కిస్తులు వసూలు చేయరాదని శాంతియుత అధికారులకు కూడా సమావేశానికి వచ్చిన అధికారులకు చెప్పామని కలెక్టర్ తెలిపారు. అసలు కలెక్టర్ ముందే చెప్పలేదని, అందువల్ల శ్రీ శ్రీనివాసరావు గారు అలా మాట్లాడవలసి వచ్చిందని శ్రీ వీరారెడ్డి అన్నారు. పనికార రుణాలు జబర్దస్తీగా వసూలు చేస్తున్నట్లు ఆరోపిస్తున్న పలువురు శ్రీధారుదారులను శాంతపరుస్తూ, ఎవరినో సంతోషపెట్టడానికి కలెక్టర్‌ను, అధికారులను మంత్రులు, శాసన సభ్యులు విమర్శించరాదని ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారు.

"శాసన సభ్యులు ఏ విషయమైనా మంత్రులకు చెప్పాలి. మంత్రులు వాళ్ళు చెప్పాలి. కాని మంత్రులు అధికారులను నిందించకూడదు. నేను అప్పుడప్పుడు అధికారులను విమర్శిస్తుంటాను. వా విమర్శ వేరు, మీవిమర్శ వేరు" అని ఆయన అన్నారు.

"ప్రజలకు విమర్శ సహజం. వారికి చేస్తూ, ఈ 'కోలాటం' (ఘర్షణ) వదులుకోవాలని ఆయన శాసనసభ్యులను, మంత్రులను కోరారు. ము తగాదాలు పక్కకు నెట్టి, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు

అయితే మంత్రులు, శాసన సభ్యుల మాటలు అధికారులు గౌరవించాలి వారి లేఖలకు జవాబు రాయాలి. వారి మాట వినాలి. వినకపోతే ఏం చేయాలో మాకు తెలుసు. అలాగే మనం కూడా ప్రజల మాట వినాలి. లేకపోతే, మనల్ని ఏం చేయాలో ప్రజలకు తెలుసు అయిన సభికుల పార్శ్వధ్వారా మధ్య చెప్పారు

ఒకర్నొకరు అనుకొని లాభంలేదు. "అందరూ కోటాల్లో అయితే కోడిపిల్ల ఎక్కడ పోయింది?" అని ఆయన ప్రశ్నించారు. 'బాడ్మింటన్' లాగా ఒకరిపై మరొకరు విసుర్లు మేకోవద్దు అని ఎదురుగా ఉన్న ప్రతిపక్ష శాసనసభ్యులు శ్రీ జైపాల్ రెడ్డి వైపు చూస్తూ, శ్రీ జైపాల్‌రెడ్డి పెద్ద (బాడ్మింటన్) క్రీడాకారుడు, అయితే ఆయన ఒక వైపే ఆడతాడు అని ముఖ్యమంత్రి వ్యాఖ్యానించగా సభ నవ్వులతో మార్మోగింది.

సభలో తనకు అటు పక్క ఇటు పక్క కూర్చున్న ఇద్దరు జిల్లా మంత్రుల నుద్దేశించి, ఈ జిల్లాలో ఏ ఇద్దరు మంత్రులకు పడిరాదు. ఎడముఖం, పెడముఖం జిల్లా మంత్రులకు అనవాయితీగా వస్తున్నదని అన్నప్పుడు సభలో ఆ ఇద్దరు మంత్రులు ఇరకాట పరిస్థితిలో కూడా నవ్వక తప్పలేదు.

శ్రీ రామచంద్రారెడ్డి, శ్రీ కె. కె. రెడ్డి కూడా స్నేహితులే కారని గుర్తు చేస్తూ, ఈ 'కోలాటం' (ఘర్షణ) వదులుకోవాలని ఆయన శాసనసభ్యులను, మంత్రులను కోరారు. ము తగాదాలు పక్కకు నెట్టి, ప్రజా సంక్షేమానికి కృషి చేయాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి చేశారు

ఆర్థికాభివృద్ధి అవకాశాలు: '81లో మెరుగైనట్లు వెంకట్రామన్ వెల్లడి

కొలంబో, జనవరి 7:

భారత ఆర్థికాభివృద్ధి అవకాశాలు కొత్త సంవత్సరంలో "మెరుగై"నవియని ఆర్థిక మంత్రి శ్రీ ఆర్. వెంకటరామన్ అన్నారు.

ఈ వ్యవసాయతరుణంలో వంటలు సమృద్ధిగా పండగలవని భావిస్తున్నామన్నారు. 1979 అనేక విధాల భారత్‌కు చాలా చెడ్డదిగా పరిణమించిందని, 1980లో పరిస్థితి కొద్దిగా మెరుగైందని, 1979లో ఉన్న 21 శాతం నుంచి ద్రవ్యోల్బణం రేటు 13.4 శాతానికి తగ్గిందని ఆయన వివరించారు.

అయితే విదేశీ మారకం చెల్లింపుల విషయంలో భారత్, శ్రీలంక కూడా జాగ్రత్తగా ఉండాలని, ఈ విషయం కొన్ని చిక్కులను, తీవ్ర పరిస్థితిని ఎదుర్కోవాల్సి రావచ్చునని మంత్రి అన్నారు.

భారతీయులను శ్రీలంక నుంచి తరలించడాన్ని త్వరితం చేసే విషయం త్వరలోనే పరిశీలించగలమని శ్రీలంక ఆర్థికమంత్రి శ్రీ ఆర్. జయవర్ధనే శ్రీ వెంకటరామన్‌కు తెలియజేశారు.

శ్రీలంకలో మూడురోజుల పర్యటన పూర్తి చేసి మద్రాసులో విలేకరులతో మాట్లాడుతూ శ్రీ వెంకటరామన్ ఈ సంగతి తెలియచేశారు. ఈ విషయమై ప్రధాని పంపిన లేఖను శ్రీ జయవర్ధనకు అందచేశామని చెప్పారు.

శ్రీలంకకు భారత్ రు. 10 కోట్ల అప్పుగా మనుకూర్చే ఒప్పందంపై సంతకం చేసే వ్యవహారాన్ని, అమోత్పత్తిని వారు మనదేశం నుంచి యంత్రాలు, యంత్రపరికరాలు కొనేందుకు ఉపయోగించుకుంటారని ఆయన అన్నారు.

శ్రీలంకలోని సమష్టిరంగంలో పరిశ్రమలు ఏర్పాటు చేయగల భారతీయ పారిశ్రామికులను ప్రోత్సహించడం జరుగుతుందన్నారు. బొంబాయిలో శ్రీలంక సెంట్రల్ బాంకు బ్రాంచీ ఆరంభించేందుకు భారత దేశం అనుమతిని శ్రీలంక ప్రభుత్వానికి తెలియచేశామన్నారు. ఆ దేశం ఆర్థిక మంత్రి శ్రీ రాసీ డిమెల్‌ను భారత్ సందర్శించవలసిందిగా ఆహ్వానించామని చెప్పారు.

ఎరువుల ఫ్యాక్టరీ ఏమయినట్లు?

హైదరాబాద్, జనవరి 7 :

ఎన్ని మంత్రివర్గాలు మారినా, కాకినాడలో రాష్ట్రప్రభుత్వం సంయుక్తరంగంలో స్థాపించదలచిన రు. 400 కోట్ల నాగార్జున ఎరువుల కర్మాగారం నిర్మాణం మొదలయే మాచనలు గోచరించడం లేదు.

ఈ కర్మాగారానికి పెట్టుబడి పెట్టే ప్రైవేట్ పారిశ్రామిక సంస్థ ఏదో ఇప్పటికీ నిర్ణయం గాకపోవడమే ఇందుకు కారణం.

కలకత్తాకు చెందిన షావలెస్ సంస్థ 'క్రిమాటార్'గా నాగార్జున ఎరువుల కర్మాగారం నిర్మాణం ప్రారంభమవుతుందని కొన్నాళ్ళక్రితం భావించారు. అయితే రెండు కోట్లు మాత్రమే పెట్టుబడిపెట్టినా ఉత్పత్తి సంపదలో 40—50 శాతం తమకు కావాలని రాష్ట్రప్రభుత్వం పట్టుబట్టడంవల్ల 'షావలెస్' చేతులు దులుపుకున్నది.

గోవాలో ఒక ఎరువుల కర్మాగారం నడుపుతున్న ఫర్టిలైజర్స్ అండ్ కెమికల్స్ అతర్వాత రంగంలోకి వచ్చింది. ప్రాజెక్టు నిర్వహణ పెత్తనం తమకు అప్పగిస్తే రూ. 12 కోట్లు పెట్టుబడి పెట్టడానికి ఈ కంపెనీ సంసిద్ధత వ్యక్తం చేసింది.

జువారి కంపెనీలో రెండు వరతులు కూడా విధించినట్లు తెలుస్తున్నది. తమకు సచ్చిన ఒకే ఒక కంట్రాక్టరుకు యూనిట్ నిర్మాణ బాధ్యత అప్పగించాలని, నాగార్జున ఎరువుల ప్రాజెక్టులో జువారి కెమికల్స్ ఒక అంతర్భాగంగా వుండాలని బిర్లాలు కోరారట



పెండ్లి ముందు, తర్వాత వ్యక్తిగతగుణము, రోగములకు, శస్త్రీయమైన చికిత్స, జీవితంలో ఆరోగ్యమునకు, యౌవనమునకు ఉత్తమ చికిత్స చేయబడును.

భారతప్రఖ్యాత సెక్స్ స్పెషలిస్టు

Dr. RAI (GOVT. REGD)

సమయము

1. 8గం॥ నుండి 11గం॥ వరకు

2. 5గం॥ నుండి 8గం॥ వరకు

రాయ్ మెడికల్ హాల్

సికింద్రాబాద్ Ph. 76795

ఏజెంట్లు కావలెను

రబ్బర్ స్టాంపు ఆర్డర్లు ప్రచారానికై ఏజెంట్లు కావలెను. కమీషన్ 40 శాతం

N. S. SUBRAMANIAN,
38 South Usman Rd., Madras.1.

అమ్మకము

15 శాతం జింకుగల జింక్—సల్ఫేట్ లభించును. జింకులోపమున్నభూములకు జింకు పుష్టిని కలిగించును. మద్రాసు, ఎక్స్-సర్వీస్ కడ్డ ధర వ్యా॥టు 1 కి॥ రూ. 1000 లు. పి.ఎస్.టి. అదనము.

సరఫరా కోసం సంప్రదించండి.

Kemcos Chemical Industries
11/14, Moores Road, Madras.6

చంద్రశేఖర్ సూచన

రాజకీయ శక్తుల పునఃసమీకరణ

అహ్మదాబాద్, జనవరి 7 : పార్టీల విలీనం ఇతర పక్షంపై షరతులు లేకుండా ముందుకు వచ్చే ఎవరికైనా జనతాపార్టీ స్వాగతం చెబుతుందని ఆ పార్టీ అధ్యక్షుడు శ్రీ చంద్రశేఖర్ నేడు పేర్కొన్నారు.

శ్రీ రాజనారాయణ్‌కు కూడా ఈ ఆలోచన వస్తే, ఆయన విషయం కూడా పరిశీలించబడుతుందని శ్రీ చంద్రశేఖర్ విలేకరులతో మాట్లాడుతూ అన్నారు.

అయితే పాత పొరపాట్లు పునరావృతం కాకుండా చూడడానికి తగు జాగ్రత్తలు తీసుకొనబడతాయని వ్యక్తిగత పరిశీలన జరగవలసి ఉందని ఆయన అన్నారు.

రైతుల ఆందోళనకు పూర్తి మద్దతు ఇవ్వడానికి తమ పార్టీ సిద్ధంగా ఉన్నదని, అంటే దానిపై తమ మాటకు విలువ వుండాలని ఆయన అన్నారు.

ఈ ఉద్యమం అహింసాయుతంగా ఉంటుందని, వారికోర్కెలు జాతీయ ఆర్థిక వ్యవస్థకు, జాతీయ శ్రేయస్సుకు విరుద్ధంగా వుండరాదని ఆయన అన్నారు.

రైతుల ఆందోళనను శ్రీ చంద్రశేఖర్ సమర్థిస్తూ, వ్యవసాయ పనిముట్లకు రెట్టింపు ధర నెట్టింపాలి వస్తున్నప్పుడు రైతు ఆగ్రహం వ్యక్తం చేయక తీసేదేమి ? అని ప్రశ్నించారు.

అధ్యక్ష పద్ధతి పాలనను గురించిన ప్రచారం కేవలం సమస్యల నుంచి దృష్టిని మళ్లించడానికి ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధి పన్నిన వ్యూహంతప్ప మరేమీకాదని ఆయన ఆరోపించారు.

ధరల పెరుగుదల, శాంతి భద్రతల క్షీణత, మత కలహాల పరిస్థితి, విదేశీ మారక ద్రవ్యం నిల్వలు తరుగుదల సమస్యల నుంచి ప్రజల దృష్టిని మళ్లించ చేయాలని అవి వాంఛిస్తున్నారని శ్రీ చంద్రశేఖర్ అన్నారు.

అధ్యక్ష పద్ధతి పాలనవస్తే తనను అధికారంనుంచి తొలగించడం తేలిక కాగలదని, మళ్లీ అధికారంలోకి రావడం కష్టమవని గుర్తించ వంతటి అవివేకురాలు శ్రీమతిగాంధి కాదని ఆయన అన్నారు.

దేశ రాజకీయశక్తుల పునః సమీకరణ ఒక్కటే కాంగ్రెసు [ఐ]కి ప్రత్యామ్నాయం కాగలదని, నాయకులకంటుక వల్ల ఫలితం లేదని శ్రీ చంద్రశేఖర్ పేర్కొన్నారు.

కాంగ్రెసు [ఐ]పట్ల ప్రజలలో భ్రాంతులు తొలగడం ప్రారంభమయిందని, దీనిని దక్కించి శ్రీమతిగాంధి ప్రభుత్వం కొనసాగక పోవచ్చునని శ్రీ శేఖర్ అభిప్రాయపడ్డారు.

అనంతపురంలో రాష్ట్రపతి భవనము నాగవిహారిలో చిరంజీవి కుమారి సీతాదేవి ఇటీవల ఊరేగింపు, జానపద నృత్యములు చేసిన సందర్భమున, డా॥ నీలం సంజీవరెడ్డి, సతీమణి ఉభయులు కుమారి సీతాదేవికి ఆశీస్సులందించుచున్న దృశ్యము.

ఎన్. జి. ఆర్. కు సాంస్కృతిక గౌరవ డాక్టరేట్

మద్రాసు, జనవరి 7 : అమెరికా సంయుక్త రాష్ట్రాలలోని అరిజోనారాష్ట్రంలో నెలకొనివున్న ప్రపంచ విశ్వవిద్యాలయ సంస్థ ఒకటి, తమిళనాడు ముఖ్యమంత్రి శ్రీ ఎం. జి. రామచంద్రన్, ప్రజాపాలనా నిర్వహణ [అనగా పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్]లో సాంస్కృతిక గౌరవ డాక్టరేట్ ప్రదానం చేసింది.

ఆయన చేపించే ప్రజలచట్ల అయాసక గల ప్రేమపూర్వకమైన వ్యాకులతను పురస్కరించుకొని, అందుకు సన్మానంగాబూ గౌరవ సాంస్కృతిక డాక్టరేట్ ప్రదానం చేస్తున్నట్లు ప్రపంచ విశ్వవిద్యాలయం ఇక్కడ విడుదల చేసిన పత్రికా ప్రకటనలో తెలియచేసింది.

2500 సంవత్సరాల కిందట పుట్టిన తత్వశాస్త్రజ్ఞుడు ప్లాటో కలగన్న, "కళాకారుని ఆధిపత్యం క్రింద రాజ్యం" అనే అదర్శానికి తమిళనాడు ముఖ్యమంత్రి కావటం ద్వారా శ్రీ ఎం. జి. రామచంద్రన్ అచరణరూపం కల్పించారని గౌరవ డాక్టరేట్ ఇస్తూ చేసిన ప్రకంసాత్మకమైన ప్రస్తావనలో పేర్కొన్నారు.

"ఆయన చైతన్య పేదనాయకత్వాన తమిళనాడు చరిత్రలో స్వర్ణయుగం అయిన పరిస్థితిలో అవందిస్తున్నది" అని పై ప్రస్తావనలో ధర్మకర్తల మండలి ప్రకటించింది.

రాణాప్రతాప్ వంశీకులచే పండిత సత్కారాలు

ఉదయపూర్, జనవరి 7 : వ్యక్తి టీనిని వదిలిస్తూ మానవాత్మను నిత్య నిరంతర జాగృతంగా నిలిపి ఉంచడంలో 1400 సంవత్సరాలుగా నిరంతరాయంగా తమ వంశం చేస్తున్న కృషికి అనుగుణంగా ప్రఖ్యాత వీరుడు మహారాణా ప్రతాప్ వంశీకులు గత ఆదివారం— సంస్కృత పండితులను, సాహితీపరులను, ఒక పాత్రికేయుని, ప్రతిభావంతులైన విద్యార్థులను ఉదయపూర్‌కు సత్కరించారు.

సంస్కృతం, హిందీ, రాజస్థాని భాషలలో పండితుడైన 80 ఏండ్ల పండిత గిరిధర లాల్‌వ్యాస్‌కు తొలి వార్షిక పురితబ్రుషి బహుమానం లభించింది. వేదార్థ రాణాల వంశీయుడు అ బహుమతి ప్రదానం చేయబడింది. అసలు రాజ్య పాలకుడు అ దైవేచ్ఛనని, పరిపాలకులవబడే వారు అయిన ప్రతినిధులు మాత్రమేనని వారి విశ్వాసం.

1969 లో మహారాణా భగవత్‌సింగ్ నెలకొల్పిన మహారాణా మేవార్ ఫౌండేషన్ ఈ బహుమతుల నిచ్చింది. మహారాణా భగవత్ సింగ్ ప్రసిద్ధ శిశోదియ వంశంలో 75వ తరం వ్యక్తి. మీరాబాయి పద్మావతుల వంశమిది. ఆగ్నేయ రాజస్థాన్‌లో అరావలి పర్వత ప్రదేశ మంతటిని ఈ వంశం వెయ్యేండ్లకు పైగా పాలించింది.

రైతు ఉద్యమాలకు మద్దతు ఇచ్చేవారిపై ఇం. కాం. నాయకుని విమర్శ

తిరుపతి, జనవరి 7 : బాధ్యతాయుత పుంయిన పదవులలో ఉన్న వ్యక్తులు దేశంలో రైతుల ఆందోళనను పరోక్షంగా సమర్థించడం శోచనీయమని ఎ.ఐ.సి.సి. [ఐ] ప్రధాన కార్యదర్శి శ్రీ కె. సత్యనారాయణ అన్నారు.

తన గౌరవార్థం తిరుపతి పట్టణ కాంగ్రెస్ [ఐ] సంఘం ఏర్పాటు చేసిన సభలో శ్రీ సత్యనారాయణరావు ప్రసంగిస్తూ తమ్మి ఆందోళనం మూలంగా ప్రధాన మంత్రి శ్రీమతి ఇందిరాగాంధికి, అపై పార్టీకి ప్రజల నుంచి అపారమయిన మద్దతు లభిస్తూ ఉండటంలో ప్రతిపక్షాలు ఆశాభంగం చెందాయని చెప్పారు. రాష్ట్ర గృహ నిర్మాణశాఖ మంత్రి శ్రీ కె. లోకయ్య, భారీ పరిశ్రమల మంత్రి శ్రీ జనార్థనరెడ్డి కూడా ప్రసంగించారు.

హైదరాబాద్ టి.వి.

8-1-81 గురువారం

యువ భారతి, వయోజన విద్య, రాగ సులువు, టి. వి. న్యూస్ రీడర్ డెనిస్ మెండ్, హిందీ కార్యక్రమం.

మర్రిపాడువద్ద డీపీడీపై ప్రత్యక్షసాక్షి కథనం

నెల్లూరు, జనవరి 7 : మర్రిపాడు వద్ద డిసెంబరు 28 వ తేదీ రాత్రి జరిగిన దారిదోపిడీ సంఘటన గురించి ప్రత్యక్ష సాక్షి శ్రీ బండి రమణారెడ్డి (నెల్లూరు మున్సిపల్ మాజీ కౌన్సిలర్) కొన్ని వివరాలు తెలియజేశారు.

అప్పుడు సమయం రాత్రి 9 గంటలు కావస్తోంది. శ్రీ రమణారెడ్డి కారులో మర్రిపాడువద్దకు వచ్చారు. కారులో ఆయన కుమారుడు, డ్రైవరు వున్నారు. అక్కడికి వచ్చేసరికి రోడ్డుమీద రెండు లారీలు, ఒక ఆయిల్ టాంకర్ నెల్లూరు దిశగా నిలివివున్నాయి. వాటిని దాటి వెళ్లడానికి శ్రీ రమణారెడ్డి ప్రయత్నించారు. కానీ రోడ్డుకు అడ్డంగా పెద్దరాళ్లు ఉండటంతో సాధ్యంకాలేదు. కారు ఆగింది.

రోడ్డు ప్రక్క పొదల్లోనుంచి గుర్తు తెలియని వ్యక్తులు కారు దగ్గరికి వచ్చారు. వారి చేతుల్లో కర్రలు వున్నాయి. ముందు సీట్లో కూర్చున్న శ్రీ రమణారెడ్డి కుమారుడు కార్లు తలుపు తీశాడు. వెనక తలుపు అద్దాలు వారి దవుర్జన్యానికి బద్దలైనాయి. బందిపోట్లను శాంతపరిచి, ఆ ముగ్గురూ తమవద్ద వున్న చేతి గడియారాలు, రు 700 నగదు యిచ్చేశారు. కారులో వున్న బ్రీఫ్‌కేస్ యిమ్మనివారు గద్దించారు. అందులో ఆఫీసు పత్రాలున్నాయని చెప్పినా వినిపించుకోలేదు. వారు ఆ బ్రీఫ్ కేస్ తెరవి, పరిశీలించి, తిరిగి యిచ్చేశారు. తరువాత వారు దోచుకున్న సొమ్మంతా పొదల్లోకి తీసుకెళ్లారు.

అక్కడినుండి తప్పించుకోవలసిందిగా ముందు లారీలోని వ్యక్తులు తమ ముగ్గురికి సలహా యిచ్చారు.

శ్రీ రమణారెడ్డి కారు వేగంగా ఆ ప్రదేశాన్ని దాటి వెళ్లింది. కొద్ది దూరంలో రెండు ఆర్. టి. సి. బస్సులు, నాలుగు లారీలు కన్పించాయి. ఆయన ఆ వాహనాల్లో వారిని హెచ్చరించారు.

అక్కడికి ఆత్మకూరు 38 కిలోమీటర్ల దూరం ఉంది. కారు ఆత్మకూరు వైపు పరుగులు తీసింది. 10—45 కు పోలీసు స్టేషన్ చేరింది.

శ్రీ రమణారెడ్డి పోలీసులకు జరిగిన దోపిడీగురించి తెలియజేశారు. వ్రాత పూర్వకంగా రిపోర్టుయిచ్చి ఆయననెల్లూరు చేరారు.

ఆ తరువాత నెల్లూరు, రేపల్లె, చెక్ పోస్టువద్ద నెదురు లారీ శ్రీ రమణారెడ్డి కంటపడింది.

ఆ రోజురాత్రి దోపిడీచేయబడిన లారీలో ఇది కూడా ఉందని ఆయనగుర్తించారు.

లారీలో వున్న శ్రీ రసూల్ వద్దకు వెళ్లి జరిగిన విషయం అడిగితే దొంగలు తమ వద్ద రు 6000 కాజేశారనీ, డ్రైవర్‌ను, క్లీనర్‌ను కొట్టారని చెప్పాడు. మరో లారీ, టాంకర్‌లోని వారిని కూడా దొంగలు దోచుకున్నారనీ, కొట్టారని అయన చెప్పారు.

వాణిజ్యపులోటు తగ్గించుటకు ఎగుమతి పెంపు ఆవశ్యకత

మంగుళూరు, జనవరి 7 : 4700కోట్ల రూపాయల వాణిజ్యపు లోటును తగ్గించడానికి ఎగుమతులను బాగా పెంచవలసిన అవసరతను భారత పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు కొత్త అధ్యక్షుడు శ్రీ ఎస్. ఎస్. పాయ్ నొక్కి చెప్పారు.

క్రూడ్ చమురు బిల్లు వివరీతంగా పెరిగినందున వాణిజ్యపు లోటు పెరిగిందనీ, దేశ ఆర్థిక వ్యవస్థను పటిష్టం చేయడానికి ఈ లోటుకు తగ్గించుకోవలసిన అవసరం ఉందని ఆయన పేర్కొన్నారు.

గత అక్టోబరు నుండి ఆర్థిక వ్యవస్థ కోలుకుంటున్న సూచనలు కన్పిస్తున్నాయనీ, విదేశాలలో ఉమ్మడి సహకారంతో పరిశ్రమలు నెలకొల్పడానికి ఇది మంచి సమయమనీ, ఇందుకు పారిశ్రామికాభివృద్ధి బ్యాంకు ప్రోత్సాహమిస్తుందని శ్రీ పాయ్ తెలియచేశారు.

ఉమ్మడి రంగంలో ప్రాజెక్టుల స్థాపన కోసం పలువురుముందుకు వచ్చినా, ఫలితాలు అంత బాగా లేవనీ, మొత్తం 390ప్రాజెక్టులు మంజూరు చేయగా, 116 ప్రాజెక్టుల పని మాత్రం సాగుతోందని ఆయన చెప్పడం జరిగింది.

దేశంలో దాదాపు 6 లక్షల లఘుపరిశ్రమలున్నాయనీ, వీటిలో 5 లక్షల పరిశ్రమలు కుంటుపడ్డాయనీ, నిర్వహణ లోపం, పెట్టుబడిని ఇతర రంగాలకు తరలించడం ఇందుకు ముఖ్యకారణమని శ్రీ పాయ్ పేర్కొన్నారు.

'కోరంగి' ప్రాంతం జాలరులు జీవనోపాధి కోల్పోయే దుస్థితి

హైదరాబాద్, జనవరి 7 : కాకినాడకు సమీపంలో 'కోరంగి' అనే అడవి ప్రాంతం వుంది. కాలువలు, పెలయేళ్ళు, ఉపనదులతో ఆ ప్రాంతం నయన మనోహరంగా వుంటుంది.

వేలాది మంది జాలరులు కాలువలు, పెలయేళ్లలో చేపలు పట్టుకొని జీవితం గడుపుతున్నారు. జాలరులకు 'కోరంగి' పర్యాప్రదేశం.

సెలయేళ్లలో మునిళ్లను పెంచాలని ప్రభుత్వం ఇటీవల సంకల్పించినట్లు తెలిసింది. ప్రభుత్వ సంకల్పం కార్యరూపం ధరిస్తే జాలరులు జీవనోపాధి కోల్పోయే ప్రమాదం వుంది. వీరి జీవనోపాధికి మరో మార్గం కూడా లేదు. ప్రభుత్వ సంకల్పం వెనుక గల కారణాలేమైనప్పటికీ జాలరులు కోటి దగ్గరి కూడు తీసివేయడం సబబుకాదు.

ఏ ప్రభుత్వ కార్యక్రమమైనా అది ప్రేదల సంక్షేమాన్ని కాంక్షించేది అయి వుండాలి. 'కోరంగి' అటవీ ప్రాంతంలోని నీరు వేలాది మందికి బ్రతుకు తెరువు చూపుతుండగా అక్కడ మొసళ్లు పెంచాలని సంకల్పించడం న్యాయం కాదని కానన సభ్యుడు, ఆంధ్రప్రదేశ్ వెనుకబడిన తరగతుల సహకార ఆర్థిక సంస్థ చైర్మన్ శ్రీ మల్లాడి స్వామి ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

ప్రభుత్వం తన సంకల్పాన్ని పునః పరిశీలించుకోవాలని ఆయన కోరారు.

[illegible], జనవరి 7 : ప్రధాని ఇందిరా గాంధి దాకుపురక్షణ కల్పించుకొని శాంతి భద్రతలను కాపాడటానికి బారీయు విద్యార్థి సమాజానికి చెందిన 30 మంది విద్యార్థులను పోలీసులు అరెస్ట్ చేశారు. జైలులో మొత్తం 50 మంది అయ్యారు. వీరిలో విద్యార్థి నాయకులు శ్రీ ప్రదీప్ భట్టాచార్య ఉన్నారు.

తాడిపత్రి మునిసిపాలిటీ

టెండరు నోటీసు

తాడిపత్రి పురపాలక సంఘము ఎన్నికలు జాబితాలు తయారుచేయుటకు గాను 20 రీముల తెల్ల కాగితములు D F C S పైజు గలవి సరఫరా చేయుటకుగాను, సీలు వేసిన టెండరు లు 9.1.81 వ తేదీసాయంకాలం 4.00 గంటల వరకు ఎలెక్టోరల్ రిజిస్ట్రేషను ఆఫీసరు మరియు కమీషనరు గారిచే గాని లేక వారి అధికారము పొందిన వారిచేగాని తీసుకొనబడును. టెండర్లను అదేదినం సాయంకాలం 4 -30 గంటలకు హాజరయిన టెండరు దారుల సమక్ష మున తెరువబడును. టెండరుదారులు ఆఫీసు పని చేయు వేళలయందు టెండరు షరతులు, డిపాజిట్ మొత్తము, తదితర విషయములు తెలిసికొనవచ్చును.

(సం) పి. సుబ్రమణ్యం,
ఎలక్టోరల్ రిజిస్ట్రేషను ఆఫీసరు,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు
తాడిపత్రి మునిసిపాలిటీ.

తాడిపత్రి పురపాలకసంఘం

టెండరు నోటీసు

తాడిపత్రి పురపాలక సంఘపు వోటర్ల జాబితా లిస్టులు, బోర్డులు సక్రమముగా సుమారు ——— పేజీలు లిస్టులను 125 కాపీలు ప్రతిపార్టునకు ప్రింటు చేయుటకుగాను సీలు వేసిన టెండర్లు తేది 12.1.81 న సాయంత్రం 4 గం.ల వరకు ఎలెక్టోరల్ రిజిస్ట్రేషన్ ఆఫీసరు మరియు కమీషనరుగారిచే గాని లేక వారి అధికారము పొందిన వారిచేగానీ తీసుకొనబడును. టెండర్లను అదేదినం సాయంకాలం 4.30 గం.లకు హాజరయిన టెండరు దార్ల సమక్షమున తెరువబడును. పై కుబరచిన తేది తర్వాత వచ్చిన టెండర్లను నిరాకరించబడును. టెండరు దారులు 15.1.81 నుండి 29.1.81 తేదీలోగా మునిసిపలు ఎన్నికల జాబితాలను ప్రింటు చేసి క్రింద తెలిపిన అధికారికి అందజేయవలయును. టెండరు దారులు ఆఫీసు పని చేయు కాలములో టెండరు షరతులను డిపాజిటు మొత్తమును తదితర విషయములు తెలుసుకొనవచ్చును.

(సం) పి. సుబ్రమణ్యం,
ఎలక్టోరల్ రిజిస్ట్రేషను ఆఫీసరు,
కమీషనరు మరియు స్పెషల్ ఆఫీసరు.
తాడిపత్రి మునిసిపాలిటీ.
తేది: 2.1.81.

భారత ప్రభుత్వము

డిప్యూటీ సాల్టు కమీషనర్ వారి కార్యాలయం,
పోస్ట్ బాక్సు నెం. 706,
మద్రాసు - 600006.

పని నెంబరు : 26 —79/80, మెయిన్ రోడ్డులో ప్లాట్ ఫారం I కలుపుచూ రోడ్లను మరియు 3 హ్యూమ్ పైపు కల్వర్టుల నిర్మాణం చేయుటకై సీలువేసిన టెండర్లు డిప్యూటీ సాల్ట్ కమీషనర్, శాస్త్రిభవన్, మద్రాసు—600006వారిచే తేది 12—1—81 నాడు మధ్యాహ్నం 3గంటల వరకు అందుకొనబడి, అదేరోజున మధ్యాహ్నం 3 —30 గంటలకు తెరువబడును. అంచనా ఖరీదు రు. 21450.77, [చిల్లర ఖర్చులు మినహా] ధరావతు సొమ్ము రు. 429.00 (నాలుగు వందల ఇరువది రొమ్మిది రూపాయిలుమాత్రం) షెడ్యూలులలు మరియు ఇతర వివరాలను సూపరింటెండెంట్ ఆఫ్ సాల్ట్, మెనుగూడూరు సర్కిల్, వారినుండి గాని, లేదా సాల్టు ఫ్యాక్టరీ ఆఫీసర్, చిన్నగంజామ్ సౌత్, చిన్నగంజామ్. పి. ఒ. ప్రకాశం జిల్లావారి నుండి తేది : 10—1—81 నాటి వరకు ఏపనిదినమునైనా పనివేళలలో పొందవచ్చును.

davp 563(258)/80

భారత ప్రభుత్వము

డిప్యూటీ సాల్టు కమీషనర్ వారి కార్యాలయం
పోస్ట్ బాక్సు నెం. 706
మద్రాసు - 600 006

పని నెం. 80/81, చిన్న గంజాం, వాల్ట్ సాల్ట్ ఫ్యాక్టరీవద్ద క్లర్క్/(ప్రిప్) [ఇన్‌స్పెక్టర్స్] క్వార్టర్లకు మార్పులు, అదనపు వసతి కల్పించుటకు అనుభవం గల కాంట్రాక్టర్ల నుండి నిర్ణీత ఫారంలో సీలువేసిన టెండర్లు డిప్యూటీ సాల్టు కమీషనర్, శాస్త్రిభవన్, పోస్ట్‌బాక్స్ నెం. 706, మద్రాసు—600006 వారిచే తేది : 12.1.1981 మధ్యాహ్నం 3 గంటల వరకు కోరబడుచున్నవి. అంచనా విలువ రూ. 23901—70 [కాంటెన్జెన్సీస్ మినహా] ధరావతు, సొమ్ము డిపాజిట్ : రూ. 478— [వాలుగా వందల డెబ్బది ఎనిమిది రూపాయిలుమాత్రమే] ఈ సొమ్మును స్టేట్‌బ్యాంక్‌ఆఫ్ ఇండియా యొక్క ఏదేనిబ్రాంచీలో చెల్లించి టెండరుతో జతపర్చి పంపవలెను. టెండర్లు అదేదినమున మధ్యాహ్నం 3—30 గంటలకు తెరువబడును. టెండరు ఫారములు మరియు అవసరమైన షెడ్యూళ్ళు మరియు ఇతర వివరాలను సూపరింటెండెంట్ ఆఫ్ సాల్ట్, మెనుగూడూరు వర్కిల్, ప్రకాశం జిల్లా నుండి గాని లేదా సాల్ట్‌ఫ్యాక్టరీ ఆఫీసర్, చిన్నగంజాం నార్త్‌సాల్ ఫ్యాక్టరీ, ఆంధ్రప్రదేశ్ నుండి తేది: 10—1—1981 వరకు ఏ పని దినమునైనా ఆఫీసు వేళలలో పొందవచ్చును.

davp 563(255)/80

ఋణము లభించును

రు. 25000 లు, అంతకు పైబడిన ఋణము, వ్యాపారము భవనము, షాపులు, థియేటరు, సినిమా, పరిశ్రమ, మిల్లు లిమిటెడ్, సిడిఎస్, ఓనర్‌షిప్ అవరణలు లేదా స్థిరాస్తులపై సరళమైన వడ్డీపై దీర్ఘకాలపు ఋణములు లభించును.

వ్రాయండి, లేద సంప్రదించండి.

M/s. Supreme Corporation (Bankers)
F/15, "Everest", 7th Floor, Tardeo Road,
BOMBAY - 400 034. Phones: 395126, 39762.

APPSC Advt. No.

ఏ. పి. ఇన్‌పార్మేషన్ సబార్డినేట్ సర్వీసునందు రేడియో సూపర్‌వైజర్ ఉద్యోగాలయందు నవరవరి నియామకమునకు యీ కమీషన్ దరఖాస్తులు కోరియు భారీసంఖ్య కంటే అందుకున్న దరఖాస్తుల సంఖ్య హెచ్చుగా నున్నకారణంవల్ల పరీక్షకు అగిన విధంగా అభ్యర్థుల జాబితాను సంక్షిప్తపరచుటకు గాను హైదరాబాద్ 1—2—1981 ఆదివారంనాడు ఒక స్క్రీనింగ్ పరీక్షను [వ్రాత పరీక్షరూపం] నిర్వహించాలని కమీషన్ భావిస్తున్నది. ఈ వ్రాతపరీక్ష లైసెన్సియేట్ డిప్లొమా హోల్డర్ రేడియో ఇంజనీరింగ్‌నందు ఒకపేపరువుండును [కాలం పరిమితి 2 గంటలు. గరిష్ఠమార్కు 100] వ్రాతపరీక్ష యొక్క ఫలితాలమీద ఆధారపడి నిర్ణయించిన వోరల్ పరీక్షకు అభ్యర్థుల సంఖ్యను కమీషన్ వారిచే నిర్ణయించబడును. వోరల్ పరీక్షయొక్క మీద ఆధారంగా మాత్రమే చివరి ఎన్నిక జరుపబడును పరీక్షకు సంబంధించిన టేబులు మరియు స్థలమును ప్రవేశపు మెమోనందు ఇవ్వబడును. వీటిని అభ్యర్థులకు తర్వాత పంపబడును.

DIPR No. 15/C3/Advt.-II/81

భారత ప్రభుత్వము — డిపార్టుమెంట్ ఆఫ్ అటామిక్ ఎ

టెండరు నోటీసు నెంబరు : సి/426/80. "ప్రాజక్టు మెయిన్ రోడ్ అస్ఫాల్టిక్ కాంక్రీటింగ్" చేయుటకొరకై ఇటువంటిపనులో మరియు పరిమాణం పనులకు నిర్వహించువున్న సి.పి.డబ్ల్యు.డి., రైల్వేలు, ఎం.ఇ.ఎస్, ఏ.సి. పి.డబ్ల్యు.డి వగైరాల అనుమతించబడిన మరియు అర్హులైన కాంట్రాక్టర్ల నుండి టెండరు తేది : 21—1—1981 వరకు సూపరింటెండింగ్ ఇంజనీరు, సివిల్ ఇంజనీరింగ్ డివిజన్, న్యూక్లియర్ ప్యూయల్ కాంప్లెక్స్, ఇ. సి. ఐ. ఎల్‌పోస్ట్, హైదరాబాద్ 500762 వారిచే కోరబడుచున్నవి. అంచనా ఖరీదు రు. 4,35,000. ధరావతు సొమ్ము రు. 10,875. వ్రాతమూలకమైన దరఖాస్తునకు శుభ్రంగల డాక్యుమెంటు జతపర్చి తేది: 19—1—1981 నాటివరకు అన్ని పనిరోజులలోను ఉదయం 10 గంటలనుండి సాయంత్రం 4 గంటలమధ్య టెండరు డాక్యుమెంట్లు పొందవచ్చు [1] మానేజర్, హైవాస్, న్యూక్లియర్, ప్యూయల్ కాంప్లెక్స్ వారిపేర్న పాం రు. 50 కు [తిరిగి యివ్వబడును] క్రయచేసిన ఎ. పి. వో. [2] అమలునందుగల కంటాక్స్ క్లియరెన్సు సర్టిఫికేటు [3] గల అయిదేండ్ల కాలంలో ఇటువంటి స్వభావ మరియు పరిమాణంగల పనులు నిర్వహించినట్లు రుజువుగా క్లయింటువండిపొందిన పని కెట్లు/చెల్లీ మానియల్స్‌తో పాటుగా పనులజాబితా [4] ఆర్థిక స్థితిమతికు రుజువు బ్యాంకర్లనుండి లేదా తత్సమానమైన వారినుండిపొందిన మోతుబరి సర్టిఫికేటు. అ పూర్తి దరఖాస్తులు పరిశీలింపబడవు. ఇతర వివరాలకు యీ కార్యాలయం నందు టెండరు నోటీసునందు చూడవచ్చును.

davp 645(398)/

కళాఖండాల సేకరణ

మ్యూజియంకోసం కొనుగోలు చేయుటకు కళాఖండాలు ఎన్నిక చేయుటకై సాలార్‌జంగ్ మ్యూజియం ట్రస్టుయొక్క అర్బువర్చేజ కమిటీ తేది 5—2—1981 మరియు 6—2—1981 నాడు ఉదయము 10 గంటలకు హైదరాబాద్ నందు సాలార్‌జంగ్ మ్యూజియం నందు సమావేశమగును.

ఇందులో భారతీయ మినియేచర్ పెయింటింగులు, లోహమరియు రాతిపెట్టెలు, నగిషీలుగల వ్రతులు, వస్త్రములు, దంతము, పురావస్తువులు, భారతీయ వస్త్రాల పురాతన నమూనాలు, పిచ్చువాసి, మరియు కలంకారీలు, అపురూపమైన కొయ్య మలు, భారతీయ ఆయుధాలు, కవచాలు, మానవుని పరిణామ మానవచెందిన పాత్రలు మరియు ఇతర అపురూపమైన అనుబంధ కళలకుచెందిన వర్గాల కళాఖండాలు పరిశీలింపబడును. ప్రత్యేక శైలులుగల నమిన పెయింటింగులు కూడా పరిశీలింపబడును.

కళాఖండాలు అమ్ముటకు ఆసక్తి గలవారు డైరెక్టర్, సాలార్‌జంగ్ మ్యూజియం, హైదరాబాద్—500002, ఆంధ్రప్రదేశ్ వారికి యీ పథకం [వ్రాయునవి] అయిటమ్‌లవారీగా వివరాలు తెలియ జేయుచూ ప్రతిఐటమ్‌లోను అంగీకరించ కనీసధరను తెలియజేయుచూ కనీసం లేదీ: 31—1—1981 నాటికి చేరునట్లు పంపవలెను. అమ్మకంనకు చూపు కళాఖండాలు స్వంతదారులు స్వయంగా హైదరాబాదులో తీసికొని రావలెను. వీనిమ్మవులను కూడా తపాలా ద్వారా పంపరాదు. అట్లు పంపినవి తెలువబడకనే పంపిన వారి బాధ్యత మీదను, ఖర్చులపైననూ త్రిప్పిపంపబడును.

[ఏ] అమ్మకంనకు చూపు పెయింటింగులు, [బి] అన్ని రకాల చెక్కడాలు [సి] వ్రాతప్రతులు & అల్బమ్‌మనేటెడ్ లేద పెయింటెడ్ చిత్రలేఖనాలను వ్యక్తులు అమ్మకంనకు చూపు సజరు వస్తువులు లంటిక్వీటీస్ మరియు ఆర్ట్‌టబర్స్ చట్టం 1972 క్రింద రిజిస్టరు చేయబడినచో ఈవిషయం వారి దరఖాస్తునందు స్పష్టంగా తెలియజేయవలెను. ఇటువంటి సందర్భములలో ఇందుకు సంబంధించిన డాక్యుమెంట్లు ఆర్బు వర్చేజి కమిటీ ముందు వస్తువులతోపాటే దాఖలుపర్చవలెను.

సెక్రటరీ

davp 791(2)/80

భారత తంతి తపాలా శాఖ

నోటీసు

సీలువేసిన కొటేషన్లు కోరబడుచున్నవి.

ఈ క్రింద గల స్టీలు అయిటములు సమ్మయి చేయుటకై సీలువేసిన కొటేషన్లు భారత రాష్ట్రపతి తరపున ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పి & టి, సివిల్ డివిజన్, నెం. 3—4—847, బర్కత్‌పురా, హైదరాబాద్—500027 వారిచే యీ కార్యాలయం నందు తేదీ : 17—1—1981 నాడు మధ్యాహ్నం 3—00 గంటలకు లేద అ ముందుగా చేరునట్లు కోరబడుచున్నవి.

క్రమ సంఖ్య	స్టీలు వివరం.	పరిమాణం	ధర రు.పై.	యూనిట్	మొ రు.
1.	6 ఎంఎం ఎం.ఎస్. స్టీలు.	20 ఎం.టి.లు		ఒక ఎం.టి.	
2.	10 ఎం.ఎం. —డిటో—	30 — డిటో—		—డిటో—	
3.	10 ఎం.ఎం. ఆర్.టి. స్టీలు	50 — డిటో—		— డిటో—	
4.	8 ఎం.ఎం. — డిటో—	— డిటో—		— డిటో—	
5.	12 ఎం.ఎం. — డిటో—	— డిటో—		—డిటో—	
6.	16 ఎం.ఎం — డిటో—	—డిటో—		— డిటో—	
7.	20 ఎం.ఎం. — డిటో—	—డిటో—		—డిటో—	
8.	25 ఎం.ఎం. — డిటో—	—డిటో—		—డిటో—	

సీలువేసిన కొటేషన్లు అదేరోజున సాయంత్రం 3—30 గంటలకు తెరువబడును.

మైల్డ్ స్టీలు ఐ. ఎస్. 226, బెస్టెడ్ క్వాలిటీగాను రిఇన్‌ఫోర్డ్ స్టీలు ఐ. 1786 మరియు బెస్టెడ్ క్వాలిటీగాను వుండులెను.

సామగ్రి 10 నుండి 12 మీటర్ల పొడవుగల్గివుండి, దానిని పి. & టి సెక్షన్ స్టోర్, చిక్కడపల్లి, హైదరాబాద్ వద్దకు సప్లయి చేయవలెను. పైన అన్ని భాగాలు గాని, లేదా పైనచెప్పిన స్టీలుయొక్క కొన్నిభాగాలు మాత్రంగాని కొనుగోలు చేయబడును. సమ్మయిదారులు అర్డరు చేసిన లుటుపంటి భాగములను మాత్రమే సరఫరా చేయవలసి వుండును.

కొటేషను తెలుపబడిన తేదీ లగాయతు, "అరువది రోజులు" వరకు చెల్లుబాటు నందుండును. సామగ్రి అందుకున్న పిదప చెల్లింపు చేయబడును.

గంటల పంచాంగం

1981 వ సం. జనవరి 8 గురువారం శ్రీ రుద్ర నామ సంవత్సర. పుష్య శుద్ధ విదియ 3.12—09, శ్రవణం రా. 9—05, వర్జ్యం రా.1—01 ల 2—35 కు.

1981 వ సం. జనవరి 9 శుక్రవారం బుద్ధ విదియ వ. 11—12, ధనిష్ట రా. 8—39, వర్జ్యం రా. 3—38 ల 5—11 కు.

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు
(1938 - 1972)

ఆంధ్రపత్రిక

రుసలేయవి యొనరించిన
కరవర యత్రీయము తన మనంబునకును దా
కొరులకు నవి పేయుకునికి
కరాయణము వరవ ధర్మపథములకెల్లన్.
(మహాభారతము

రుద్రోద్గారి నామ సం. పుష్య శుద్ధ విదియ
గురువారం

పపంచబాంకునిర్ణయం

మహారాష్ట్రలోని ధాల్-వైషెట్ రసాయనిక ఎరువుల కర్మాగారం నెలకొల్పటానికి ప్రపంచ బాంకు వారు 25 కోట్ల డాలరుల అప్పు ఇస్తామన్నారు. ఈ ఫాక్టరీని నిర్మించటానికి పి బ్రౌన్ కంపెనీ అనే అమెరికా సంస్థ సాంకేతిక సహాయం చేస్తానన్నది. మొదట్లో భారతదేశం ఈ సంస్థతోనే ఒప్పందం చేసుకుంది. కాని, ఈ ఒప్పందాన్ని రద్దుచేసి వేరే రెండు కంపెనీలని ఎన్నుకుంది. ఈ మార్పు ప్రపంచ బాంకు వారి అమోదం పొందలేక పోతోంది. జూన్ 1979 లో మంజూరు అయిన ఈ ఋణం 1980 ఆఖరు లోపల వినియోగం మొదలు కాకపోయినట్లయితే అది ఉపసంహరింపబడవచ్చునని ప్రపంచ బాంకువారు అన్నారుట. వినియోగం ప్రారంభం కాలేదు కనుక, సాంకేతిక సహాయం దేసే సంస్థని మార్చారు కనుక అప్పు రద్దు అయినట్లు వార్తలు వివరిస్తున్నాయి. ఇది భారతదేశం, ప్రపంచబాంకులమధ్య అపోహలని పెంచుతుం దనటంలో సందేహం లేదు. ఒకప్పుడు అస్వాన్ అనకట్టకి ఇస్తామన్న అప్పుని ఇవ్వక పోవటంవలననే ఈజిప్టు, అమెరికాల మధ్య విద్వేషాలు చెలరేగాయి. సహాయ నిరాకరణ దేసే దేశం అమెరికా ఒకటేకాదు. ఇటీవలి ఈ దేశం ఇటువంటి కార్యాలు కొన్ని తీవ్రమయిన సంచనాలు కలిగిస్తూ ఉంటాయి. ధాల్-వైషెట్ కి ఇవ్వవలసిన ఋణం ఎగవేత అనవసరమయిన అపోహలకి దారి తియ్యరాదని కొందరు అప్పుడే హెచ్చరిస్తున్నారు. ప్రపంచ బాంకులో అమెరికా సంయుక్త రాష్ట్రాల పెట్టుబడి అధికంగా ఉన్నమాట నిజం. సాధారణంగా ఈ సంస్థ అధిపతిగా కూడా అమెరికా దేశస్థుడే ఉంటూ ఉంటాడు. ఈ పద్ధతి మారాలని ఇంతకి ముందే శ్రీ క్లాపెన్ అధ్యక్షుడుగా ఎన్నిక అయిన సందర్భంలో కొందరు అన్నారు. భారతదేశం కొంత కాలంపాటు ప్రయివేటు విదేశీ వాణిజ్యసంస్థల పెట్టుబడి విషయమయి వైముఖ్యం ప్రదర్శిస్తూ వచ్చింది. ఇప్పుడు వైఖరి మారినట్లు చెప్పబడుతోంది. ఇతర దేశాల ప్రయివేటు కంపెనీల పెట్టుబడి వ్యాపార దృష్టితో మాత్రమే చెయ్యబడుతుంది కాబట్టి భారతదేశం కేవలం ఒక వాణిజ్య సంస్థగా వర్ణింపబడే ప్రపంచ బాంకుతో తగిన సర్దుబాటులు చేసుకోగలదు. ఈ విషయంలో సర్దుబాటు వీలుకాకపోతే ముంచుకు పోయినది ఏదీ లేదు కాని ప్రపంచ బాంకు ప్రవర్తన ప్రశంసనీయంగా లేదని ఆ సంస్థని నడిపేవారు గుర్తించగలరని ఆశించాలి.

దక్షిణాదికి ఏ భాష?

దక్షిణ మధురలో దుగుతున్న ప్రపంచ తమిళ మహా సభలలో మాట్లాడుతూ తమిళనాడు శాసన మండలి అధ్యక్షుడు శ్రీ శివజ్ఞానం దక్షిణ ప్రాంతపు రాష్ట్రాలకి అరవం "సామాన్యభాష"గా ఉండాలని అన్నారు. ఒకప్పటి మదరాసు, నేటి తమిళనాడులో తమిళానికి తప్ప ఇంకొక భాషకి స్థానం ఇంచుమించు లేనట్లే కాని శ్రీలంక, సింగపూర్, మలేసియాలలో అరవవారి జనాభా కొంత ఉండటంచేత ఆ దేశాలలో తమిళానికి అధికార భాషాస్థానం లభించాలని తమిళాభిమానులు అంటూనే ఉంటారు. అగ్నేయ ఆసియా దేశాలు కొన్ని, శ్రీలంక, దక్షిణావధం-ఇవన్నీ కలిపి ఒక "ద్రావిడ నాడు" కావాలన్న నినాదం కూడా ఇటీవల దాకా వినపడుతూనే ఉండేది. ఏ రాష్ట్రంలో ఆ రాష్ట్రంవారి భాషకి ప్రథమ స్థానం ఉండాలంటే ఆక్షేపణ ఉండనే ఉండదు కాని తెలుగు, కన్నడం, మలయాళం మాట్లాడేవారు అరవాన్ని "సామాన్య భాష"గా స్వీకరించాలంటే ఎవరికయినా ఆశ్చర్యం కలుగుతుంది. ఇటువంటి సూచనలని తెలుగువారు పట్టించుకోనటం కూడా తగదు.

భారత్‌కు ప్రపంచ బాంకు అప్పు ఇచ్చే ఆలోచన విరమణ

వాషింగ్టన్, జనవరి 7: భారత్‌లో రెండు ఎరువుల కర్మాగారాల కర్మాగారానికి 2500 లక్షల డాలర్ల ఋణాన్ని వ్వాలనే ఆలోచనను ప్రపంచ బాంకు విరమించింది. ఇంజనీరింగ్ నిపుణులు ఎన్నికచేసిన పిబ్రౌన్ కంపెనీనేవలను ఉపయోగించుకోరాదని భారత ప్రభుత్వం నిర్ణయించడమే దీనికు కారణం అని బాంకు అధికారవర్గాలు తెలియజేశాయి.

ఋణం ఇచ్చే ఆలోచన ఎందుకు విరమించుకున్నారనిఅడిగగా ఆ విషయం చర్చించవలసి బాంకు ప్రతినిధి ఒకరు నిరాకరించారు. అది మురిగిపోయిందని మాత్రం అన్నారు.

గాలిచేత ఋణాలు ప్రమాదంలో చురుకుగా పరిశీలించాలని బాంకు నిర్ణయించింది. ఇది నిదర్శనమని అంతర్జాతీయ రైతు సంఘాలు అభిప్రాయపడ్డాయి.

ఇదే విషయాన్ని బృందం అమెరికా [illegible] ఎరువుల ప్రభుత్వం [illegible] కంపెనీని [illegible] ఉపయోగించుకోవడం [illegible] సమర్థించింది [illegible] బదులుగా టాల్‌హాస్ [illegible] ప్రిసిస్ కన్సల్టింగ్ కంపెనీ, [illegible] ఇచ్చింది [illegible] వర్గాలు తెలియచేశాయి.

[illegible] ఏది మంచిదని [illegible] ప్రభుత్వం చేసిన [illegible] ఇటీవల విదేశీయులు ఈ విషయంప్రస్తావించగా అన్నారు.

తిరుపతి బస్సు ప్రమాదం: ముఖ్యమంత్రి సంతాపం

హైదరాబాదు, జనవరి 7: తిరుపతిపద్ద ఆర్. టి. సి. బస్సు ప్రమాదంలో మంగళవారంనాడు తొమ్మిది మంది వ్యక్తుల మరణం పట్ల ముఖ్యమంత్రి శ్రీ టి. అంజయ్య విచారం వ్యక్తపరిచారు.

గాయపడిన వారు సత్వరం కోలుకోవాలని అభిలషిస్తున్నట్లు ముఖ్యమంత్రి తమ సందేశంలో పేర్కొన్నారు.

పాకిస్తాన్‌లో మెతక ఇనుము కార్మాగారం

లాహోర్, జనవరి 7: దేశంలో అభివృద్ధి ఇనుప ఖనిజం నుండి మెతక ఇనుము తయారు చేసే కర్మాగారం [illegible] పాకిస్తాన్ స్టీల్ కార్పొరేషనువారు [illegible]

తీర నౌకా రవాణా అభివృద్ధి ఆవశ్యకత

ప్రస్తుతం దేశం [illegible] సమస్యల దృష్ట్యా తీర నౌకరవాణాను, అంతర్గత జలమార్గ రవాణాను అభివృద్ధిపరచవలసిన అవశ్యకత ఉంది. రోడ్డు, రైలు రవాణా ద్వారా సరుకులను వివిధ ప్రాంతాలకు రవాణా చేయాలంటే కాలయాపనతోపాటు అధికమైన వ్యయాలను కూడా భరించవలసి వస్తున్నది. ఈ మధ్య రైలు వ్యాగనుల కొరత ఏర్పడినందువల్ల సరుకుల రవాణా సక్రమంగా జరగటం లేదు. అనేక పరిశ్రమలు యిబ్బందులకు గురయ్యాయి. అయితే జలమార్గాల ద్వారా సరుకులను రవాణా చేస్తే ఖర్చులు తగ్గుతాయి. వస్తువులను సకాలంలో గమ్యస్థానానికి చేర్చవచ్చును. రెండు పెద్ద రేవుల మధ్య నౌకా రవాణా సమర్థవంతంగా జరగడంలో తీర నౌకా రవాణా పాత్ర ఎక్కువగా ఉంటుంది.

మనదేశానికి ఆరు వేల రెండు వందల కిలోమీటరులు తీరం ఉన్నది. దేశం మొత్తం మీద సుమారు 173 రేవులు ఉన్నాయి. వీటిలో పది పెద్ద రేవులు ఉన్నాయి. కలకత్తా, పరదీప్, విశాఖపట్నం, మద్రాసు, టూటికోరిన్, కొచ్చిన్, మార్మాగోవా, మంగుళూరు, బొంబాయి, కాండ్లా రేవులు పెద్దవి. ఇవి గాక మరో ఇరవయి ఒక్క రేవులు మధ్య రకానికి మిగిలినవన్నీ చిన్నతరహా రేవులుగా ఉన్నాయి. చిన్న రేవులలో ప్రధానమైనవి— మాండలి, జేడి, వోళా, పోర్బందర్, వీరవాల్, నమహువా, భావనగర్, బ్రోచ్ అలెప్పీ, కాలికట్, క్విలన్ (పశ్చిమ తీరం) కాకినాడ, మచిలీపట్నం, నిజాంపట్నం (తూర్పు ప్రాంతం).

1947 సంవత్సరంలో తీర రవాణాకు రెండు లక్షల టన్నేజి ఉన్న యాభయి స్టీమ్డి వ్యాపార నౌకలు ఉండేవి. 1970 వాటికి వాటి సంఖ్య 258 కు పెరిగింది. వాటి టన్నేజి ఇరవై మూడు లక్షలకు వృద్ధి చెందింది. అయితే వీటిలో 177 విదేశీ రవాణా, తీర రవాణా కూడా చేస్తున్నాయి.

పెద్ద రేవుల నిర్వహణను, వాటి అభివృద్ధిని పోర్టు ట్రస్టులు చూస్తుంటాయి. చిన్న రేవులు, రాష్ట్ర ప్రభుత్వాల ఆధ్వర్యంలో నిర్వహింపబడుతున్నాయి. చిన్న తరహా రేవులను అభివృద్ధిపరిస్తే, తీర నౌకా రవాణాను సమర్థవంతంగా నిర్వహించవచ్చును.

తీర నౌకా రవాణా ద్వారా ఉప్పు సిమెంట్ రసాయన ఎరువులు, కలప, నున్నపు రాయి, కొబ్బరి పీచు, ఎండు కొబ్బరి, కాఫీ గింజలు, అల్లం, రబ్బరు, తేయాకు, పొగాకు, వేరుశనగ మొదలగు సరుకులను రవాణా చేయవచ్చును. అందువలన రైళ్లు, లారీల మీద కొంత భారం తగ్గుతుంది. అంతేకాక రవాణా ఖర్చులను చాల వరకు అదా చేయవచ్చును.

అయితే ఈ రవాణాను అభివృద్ధి పరచాలంటే ఎక్కువ మొత్తాలలో నిధులు కావలెను. ఈ మధ్య కొన్ని నౌకా నిర్మాణ కంపెనీలు ఆర్థికంగా దెబ్బతిన్నాయి. వాటిని పునరుద్ధరించాలంటే ఆర్థిక సహాయం చేయవలసి ఉంది. నౌకా నిర్మాణ పరిశ్రమను అభివృద్ధిపరచినందువలన ఉద్యోగావకాశాలు పెరుగుతాయి. అనేక అనుబంధ పరిశ్రమలు కూడా అభివృద్ధి చెందుతాయి. ఆరవ పంచవర్ష ప్రణాళిక ముగిసాయిదాలో తీర నౌకా రవాణాకు తక్కువ మొత్తాలు కేటాయించబడ్డాయి. ఈ మొత్తాలు నౌకలు అభివృద్ధికి చాలిన స్థితిలో లేవు. అంతే గాక తూర్పు ప్రాంతంలోను, పశ్చిమ తీర ప్రాంతంలోను చిన్న రేవుల అభివృద్ధి ఒకే విధంగా జరపడంలేదు. చిన్న రేవుల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కువ శ్రద్ధ తీసుకోవాలి. రాష్ట్రాలకు కేంద్రం నుంచి ఆర్థిక సహాయం అందాలి. దేశంలో జరుగుతున్న వ్యాపారాభివృద్ధి దృష్ట్యా తీర నౌకా రవాణాను, అంతర్గత జలమార్గ రవాణాను అభివృద్ధి పరచడానికి ప్రభుత్వం కృషి చేయాలి.

చిన్న రేవులను అభివృద్ధిపరచినట్లయితే సరుకులను విదేశాలకు ఎగుమతి చేసేటప్పుడు కొన్ని ఖర్చులను తగ్గించుకోవచ్చును. అదేకాక చిన్నతరహా రేవులను అభివృద్ధిపరచే పక్షంలో పెద్ద రేవులలో రద్దీ తగ్గుతుంది.

—అన్నపరెడ్డి కృష్ణారెడ్డి

దినఫలం

8-1-81 గురువారం

ఈ సం. 1902 పుష్యం—18

మేషం : అన్ని విషయాలు, వ్యాపారరంగాన్ని గూర్చినవి పరిష్కరించుకోగలరు. దూర బంధువులు ఇంటికి రాగలరు. అధిక వ్యయ సూచక దినం. రాజకీయంగా కూడా అనుకూల దినం గాదు.

వృషభం : కంటికి ఎదురుగా అవకాశాలున్నా, వానిని సద్వినియోగం చేసికొనే అవకాశం లేదు. ధనాదాయం చెప్పేలులేదు. యత్న కార్యసిద్ధికి అవకాశంలేదు. అందుకు తోడు ఆరోగ్యలోపం.

మిథునం : ఉత్సవ ఫలదాయక దినం. కళారంగంలో, పత్రికారంగంలో అవకాశాలు చిక్కగలవు. అదనించి అవకాశం అనుకూలపరం చేయగలవారిని కలిసికోగలరు.

కర్కాటకం : రచనావ్యాసంగం ఫలవంతం. కార్యసిద్ధి, జయం చెప్పదగినదినం. మీ మాటను మన్నించి, గౌరవించి, లాభించే కార్యాలలో పహరాయడేవారున్నారు. గ్రహించండి.

సింహం : రాజకీయంగా అనుకూలదినం. పోరు, ఆనందంగా దినం జరిగిపోతుంది. ఆప్రయత్న ధనలబ్ధికి అవకాశమున్నది.

కన్య : ఏవం సహాయం చేయనున్నారని, వృత్తి ఉద్యోగాలను అలక్ష్యం చేయకండి. కించిత్తు ఆదాయం రాకపోదు. స్థిరాస్తిని గూర్చిన అందోళన సంభవం.

తుల : వ్యాపారంలోగాని, వ్యవసాయంలోగాని మీకు అనుకూలత గలదు, కృషి చేయండి, లాభదాయక దినం. క్రీడారంగంలో కొందరకు అవకాశాలేగాక, యత్న కార్యసిద్ధి.

వృశ్చికం : వ్యాపారం సానుకూలమయ్యే మార్గమున్నది. వ్యవహారం ఏర్పాటు ఉంటే అది పరిష్కరింపబ గలదినం. ఆరోగ్యలోపం ఏర్పడకుండా దైవారాధన గావించుకోండి.

ధనుస్సు : మంచి ఫలితం అందుకొనే మార్గం గల దినం. బంధువులనుండి శుభవర్తమానం అందుకొనేమార్గంలేదు. అందుకే తాత్రయం, కాని ప్రయోజనం లేదు.

మకరం : వర్తమానం అనుకూలదాయకం. ఒకవేళ అది శుభ ప్రస్తావనగా వచ్చు, లేక వ్యాపార విస్తరణ ప్రయత్నంగావచ్చు. కృషివదలకండి. ఆదరు మున్నది.

కుంభం : వస్త్ర సేకరణకు, ధనార్జనకు, అవకాశాలు నూతనంగా చేజిక్కించుకొనే ప్రయత్నం చేయగలరు. బాగా కృషి చేస్తే, ఏదోవిధంగా ఫలవంతం కాగలవు. గోచారఫలం అనుకూలదాయకంగాదు.

మీనం : బంధువులతో, హితులతో, కుటుంబ సభ్యులతో, అథవా సంతానంతో కీచులాటలు రాగలవు. సంభాషణలో జాగరూకత వహించటం ఎంతైనా మేలు. సూటిగా, ధాటిగా ఆలోచించటం, భాషించటం అవసరం.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి.

కృష్ణింధ్రా కొండ

యామిలోల పద్మనాభ స్వామి

3 వ సర్గ

జీవితాంతకరైర్లోకై
ర్మృదద్భిరివ పన్నగైః
మహా ప్రమాదే విరతే
తప్తపాటక భూషణే 18
ఖడ్గవేతే నిరాజతే
నిర్ముక్తా నివ పన్నగా
తాకితే ప్రాణాలు లోడినేవేస్తాములన్నట్లు
బుసకొట్టుతూన్న పాములాగా భయంకరములై మందీర్ఘములై పసిడి చేరుల పట్టాలతో ఉన్న ఖడ్గాలు పొర విడిచిన త్రాచుల్లాగున్నాయి.

ఏవం మాం పరిభూయంతం
కస్మాద్వైవాని భూపతః 19
ఇంతసేపు ఇలాగు మా రాయబారాన్ని వాలో ఒక్క మాటైనా మా టాడజేయ
మగ్రీవో వాను ధర్మాత్మా
కర్తిద్వానరయూథ భుః
నీరో వినిత్తో భ్రాత్రా
జగద్ప్రభుతి దుఃఖిలః 20
ఒక, నా కథ చెప్తాను వినండి.
సుగ్రీవుడు అనే ఒక వానరరాజు, ధర్మబుద్ధిగలవాడు నీరుడు అన్నదమ్ముల అవకాశము పొంది అ [illegible] కొండ లంటా దుఃఖముతో తిరుగుచున్నాడు.

ప్రాప్తోహం ప్రేషిత స్తేన
సుగ్రీవేణ మహాత్మనా
రాజ్ఞా వానర ముఖ్యానాం
హనుమాన్నామ వానరః 21
వానరులకు చెప్పదగిన అధిపుడు సుగ్రీవుడు. మంచి మనసువాడు. ఆయన పంపగా మీ దగ్గరకు వచ్చాను నేను నన్ను హనుమంతుడు అని అంటారు నేనూ వానరుడనే.

యువాభ్యాం యదా ధర్మాత్మా
సుగ్రీవ స్సుఖ్యమిచ్ఛతి
తస్యహం సచివం విద్ధి
వానరం పవనాత్మజమ్ 22
ఆ సుగ్రీవుడు మీలో స్నేహం చెయ్యవలెనని అనుకుంటున్నాడు. నేను అదేనే మనుకుంటు అనుసరించి నాను తోచిన మంచిమాటలు చెప్పుతూ ఉంటాను మా నాయన వాయువు.

భిక్షురూపా ప్రతిచ్ఛన్నం
సుగ్రీవ ప్రేషితం కావ్యయా
ఋశ్యమూకాదిహ ప్రాప్తం
కామగం కామరూపిణమ్ 23
మా రాజుకి మేలు కలిగించాలనే కోరికతో ఋశ్యమూక పర్వతమునుంచి భిక్షు రూపముతో ఇలాగు వచ్చాను. కామ గమనము కామ రూపమూ కలవాడను నేను.

(సశేషం)

రాష్ట్రంలో అధికారభాష తెలుగు అమలుపట్ల సంతృప్తి

కరీంనగర్, జనవరి 7: రాష్ట్రంలో అధికార భాష తెలుగు అమలు సంతృప్తికరంగా ఉందని, అధికార భాషా సంఘం (తెలుగు) చైర్మన్ శ్రీ వందే మాతరం రామచంద్రరావు వ్యక్తం చేశారు.

రాష్ట్రస్థాయిలో అధికార భాష తెలుగు అమలు కృష్ణా, మహబూబ్ నగర్, వరంగల్ జిల్లాలో ఎక్కువ శాతం జరుగుతుందని ఆయన పత్రికా విలేకరుల సమావేశంలో అన్నారు.

ఇంతవరకు 27 శాఖలకు చెందిన పద కోశాలను ప్రచురించినట్లు, అటవీశాఖకు సంబంధించిన పదకోశాన్ని తయారు చేస్తున్నామని శ్రీ రామచంద్రరావు చెప్పారు. రాష్ట్రంలో తెలుగు పూర్తిగా అమలు పరచడానికి పదివేలకైపైచిలుకు అవసరమని, ఇందుకు హోల్డ్, రెమింగుటన్ కైపైచిలుకను సంస్థల ప్రతినెలా వంద సరఫరా చేయడానికి పాల్గొన్నారు.

సంఘాయితీ రాజ శాఖలో తెలుగును అధికార భాషగా అమలు జరపడానికి అధికారిని నియమించినట్లు ఆయన చెప్పారు.

రాష్ట్రంలో తెలుగు కైపును నేర్చుకున్న వారు ఆరువేల మంది ఉన్నారని, కర్నూలు, కృష్ణా, నిజామాబాదు జిల్లాల్లోని కోర్టులలో తెలుగు అమలు జరుగుతున్నదని ఆయన తెలిపారు.

రానున్న ఆరు మాసాల కాలంలో కరీంనగర్ జిల్లాలో పూర్తిగా అధికార భాష తెలుగు అమలు జరుగునున్నదని శ్రీ వందే మాతరం రామచంద్రరావు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ఈ సమావేశంలో అధికార భాష సంఘం సభ్యులు శ్రీ యస్. టి. వి. పి. కూర్మాచార్యులు, శ్రీ యస్. వి. భుజంగరాయ శర్మ (హి. స.)



1981 సంవత్సరానికి కర్నూలు జిల్లా వాణిజ్య పారిశ్రామిక మండలి అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన శ్రీ ఎస్. రామలింగయ్య

కరీంనగర్ జిల్లా

రైతులగోడు పట్టించుకోని ప్రభుత్వాలు: టేంగ్డీ

కరీంనగర్ జనవరి 6: రైతుల వోట్లతో ఎన్నికయిన నాయకులతో ఏర్పాటయిన ప్రభుత్వాలు రైతుల గోడును పట్టించుకోవడం లేదని మాజీ పార్లమెంటు సభ్యుడు, అఖిల భారత కిసాన్ వాయకుడు శ్రీ దత్తోపంత్ టేంగ్డీ అన్నారు.

కరీంనగర్‌లో భారతీయ కిసాన్ సంఘ్ జిల్లాశాఖ ఏర్పాటు చేసిన బహిరంగ సభలో మాట్లాడుతూ, రైతులు పండిస్తున్న పంటలకు ప్రభుత్వం గిట్టుబాటు ధరలు కల్పించడం లేదని ఆయన విమర్శించారు.

భారతీయ కిసాన్ సంఘ్ ఆవిర్భావం గురించి ప్రస్తావిస్తూ రాజకీయ పార్టీలతో సంబంధం లేకుండా రైతుల న్యాయమైన హక్కుల కోసం పోరాడటమే సంఘ్ ధ్యేయమని ఆయన చెప్పారు.

రైతులు పంటకాలంలో పెట్టిన పెట్టుబడిని ధాన్యం అమ్మకం మీద పొందలేక పోతున్నారని, సరిఅయిన ధర అభించినపుడు మాత్రమే రైతులు బాగు పడగలరని శ్రీ టేంగ్డీ అన్నారు.

ఎన్నికల సమయంలో రాజకీయ నాయకులు రైతుల వద్దకు వెళ్ళి కల్లబొల్లి మాటలు చెప్పి వోట్లను పొంది, ఎన్నిక అయిన తర్వాత రైతులు పడుతున్న సమస్యల గురించి ఆలోచించరని ఆయన ఆరోపించారు.

వ్యవసాయ ధరల కమీషనును పునర్వ్యవస్థీకరించాలని, రైతులకు ప్రాతినిధ్యం కల్పించాలని ఆయన అన్నారు.

రైతులు సంఘటితంగా ఉంటూ తమ న్యాయమైన సమస్యల పరిష్కారం కోసం పోరాటం సాగించాలని శ్రీ టేంగ్డీ చెప్పారు. ఈ సభకు భారతీయ కిసాన్ సంఘ్ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు శ్రీ జె. దామోదర రావు అధ్యక్షత వహించారు.

సభలో భారతీయ కిసాన్ సంఘ్ ఉపాధ్యక్షుడు శ్రీ సూర్యనారాణయరెడ్డి, రాష్ట్ర శాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ శీలం జోగారెడ్డి, శ్రీ జె. రామచందరరావు, శ్రీ కె. విద్యాసాగర్ రావు తదితరులు మాట్లాడారు. బహిరంగ సభకు ముందు ప్రతినిధులు పట్టణ వీధులగుండా ఎడ్లబండ్లలో వూరేగింపు జరిపారు.

కిసాన్ సంఘ్ జిల్లాశాఖ ప్రధాన కార్యదర్శి శ్రీ రాజగోపాల్‌రావు వందన సమర్పణ చేశారు. (హి. స.)

కరీంనగర్ జిల్లాలో కుటుంబనియంత్రణ శస్త్రచికిత్సలు

కరీంనగర్, జనవరి 7: జిల్లాలో డిసెంబరు 10 నుండి 31 వరకు జరిగిన వేక్టమీ శిబిరంలో 1850 కుటుంబ నియంత్రణ శస్త్ర చికిత్సలు జరిగినట్లు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టరు ఈశ్వర బందర్ చెప్పారు.

జిల్లాలో ఈ సంవత్సరం 16,853 శస్త్ర చికిత్సలు లక్ష్యంకాగా ఇంతవరకు 9,300 కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు జరిగినట్లు ఆయన తెలిపారు.

జిల్లాలో నిర్వహించిన వేక్టమీ శిబిరంలో 28 జట్లు కృషి చేసినట్లు ఆయన చెప్పారు.

వెలిది గ్రామంలో జాతీయ సేవాశిబిరం

కరీంనగర్, జనవరి 7: జమ్మికుంట ఆదర్శ కళాశాలకు చెందిన జాతీయ సేవా విభాగం విద్యార్థులు వెలిది గ్రామంలో మూడు రోజులపాటు శ్రమదానంతో నిర్మించారు.

ఈ నెల 4 వ తేదీన జరిగిన ముగింపు సమావేశానికి పెద్దాపూరాయ కాపన సభ్యుడు శ్రీ డి. వెంకట్రావు అధ్యక్షత వహించారు.

పాఠశాలలు, కళాశాలల్లో యన్. యస్. యస్. ను పాఠ్యాంశంగా పెట్టాలని అసెంబ్లీ కలెక్టర్ శ్రీ వి. వి. సుబ్బారావు సూచించారు. గ్రామాలు అభివృద్ధి చెందినపుడు దేశం అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు.

నెహ్రూ యువక కేంద్రం, యూత్ కోఆర్డినేటరు శ్రీ వి. రామారావు మాట్లాడుతూ, గ్రామాభివృద్ధికి యువకులు నిర్మాణాత్మక కార్యక్రమాలు చేపట్టాలని కోరారు.

జిల్లా పౌర సంబంధశాఖాధికారి శ్రీ ఎన్. వి. వసంతరావు, కళాశాల ప్రిన్సిపాల్ శ్రీ దామోదర్‌రెడ్డి తదితరులు మాట్లాడారు. శిబిర నిర్వాహకుడు లెక్చరర్ శ్రీ పరసింహారెడ్డి వివేదిక సమర్పించారు. శ్రీ టి. దామోదర రెడ్డి వందన సమర్పణ చేశారు.

జంట బస్సులు

మంచిర్యాల, జనవరి 7: హైదరాబాద్‌లో సిటీ బస్సుల లాగానే మంచిర్యాల నుండి చెన్నూరు వెళ్లే బస్సులు వస్తే ఒక్కసారి రెండు చొప్పున కలిసి వస్తాయి. లేకపోతే అవలు రావు.

మంచిర్యాల నుంచి చెన్నూరు వెళ్ళడానికి ఉన్న రెండు బస్సులు కలిసే వస్తాయి. కలిసే వెళతాయి. ఈ బస్సులకు ప్రజలు భార్యాపుత్రుల బస్సులని పేరు పెట్టారు. కానీ ఈ విధంగా బస్సులు ఒకే నిర్ణీత వేళలకు కట్టుబడి లేకపోవడం ప్రజలకు ఇబ్బందులను కలిగిస్తున్నది. [హి. స]

నెల్లూరు జిల్లాకు తుంగభద్ర నీరు

హైదరాబాదు, జనవరి 7:— నెల్లూరు జిల్లాలో పరివంట నష్టపడకుండా తుంగభద్ర నీటిని పెన్నానదికి మళ్లించి అయకట్టుకు సరఫరా చేయాలని బి. జె. పి. వాయకుడు శ్రీ ఎం. వెంకయ్య వాయుడు మంగళవార సుధ్యాహ్నం ఇక్కడ ముఖ్యమంత్రికి విజ్ఞప్తి చేశారు.

లక్ష ఎకరాల్లో వరి వేశారని, ఇంకా రెండు లక్షల నీరు సప్లయి చేయకపోతే పైరు ఎండిపోగలదని ఆయన అన్నారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి యిచ్చిన హామీని నెరవేర్చాలని ఆయన కోరారు.

తూర్పు పశ్చిమ

(ఈ క్రింది 'మావూరిసమస్య' పంపినవారందరికీ ఒక వెలోజిలపాటు ఆంధ్రపత్రిక పంపుతాము. కార్యమును బట్టి విజయవాడ—హైదరాబాద్ ఎడిషన్‌లలో ఏదోఒకటి పంపగలము. ఈ సమస్యపోస్టు కార్డులపై మాత్రమే వ్రాసి పంపవలెను)

పిలగటూడు

మా వూరిలో ఆడవారి పాయిఖానా పడుపాయం లేదు.

డి. మురళీ ప్రసాద్, కేశ్ డి. వెంకటేశ్వరరావుగారు, సింగలూరు, చంద్రాల పోస్టు, గుడివాడ తాలూకా [కృష్ణా].

హావలిగి

జనాభా2000. కాని మా గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, పశువుల ఆసుపత్రి లేవు.

ఎం. సరస్వతి, హావలిగి, వయా విజవన కల్లు, ఉరవకొండతాలూకా [అనంతపురం]

రామవరం

ఇక్కడ కళాశాల, ఉన్నత పాఠశాల ఉన్నాయి కాని గ్రంథాలయం లేదు.

ఎస్. కాళీ ప్రసాద్, కేశ్ కంట్రాక్టుగారు, [illegible]వరం, ఇంటి నంబరు డి.నె. 215, శ్రీనివాస టాకీస్ వద్ద, రామవరం, కొత్తగూడెం తాలూకా [ఖమ్మం]

తెలుగు

భారతదేశ జనాభాగణన 1981

అయ్యా, 9.2.1981వ తేది నుండి 28.2.81వ తేది వరకు భారతదేశ జనాభా గణన [1.3.81వ తేదినుండి 5.3.81వ తేది వరకు పునఃపరిశీలన] జరగనున్నది. ఈ సందర్భమున భారతదేశ రిజిస్ట్రార్ జనరల్ మరియు జనాభా గణన కమిషనరువారికి ఆంధ్రపత్రికాముఖమున కొన్ని మాచనలు చేయుచున్నాను.

1. కుటుంబ యజమాని సంతకం లేక నిశాని.

పది సంవత్సరముల కొక పర్యాయం నిర్వహింపబడే గొప్ప జాతీయ ప్రాముఖ్యం కలిగిన ఈ [గోపనీయము] కార్యక్రమంలో గణనకునిచే పూరింపబడే ముఖ్యమైన కుటుంబ షెడ్యూలు ఫారములలో కుటుంబ యజమాని సంతకం లేక నిశాని మరియు వ్యక్తి చిట్టీ ఫారములలో వ్యక్తుల లేక ఆ వ్యక్తులకు సంబంధించిన కుటుంబ యజమాని సంతకం లేక నిశాని కనుక నిర్బంధంగా ఉన్నట్లయితే జనాభా గణన ఉద్యోగి అడిగిన ప్రశ్నలకు ఉద్దేశపూర్వకంగా తప్పు సమాధానములను యిచ్చుటకు, తనకు తెలిసినంతవరకు పూర్తిగా విశ్వాసాత్మకమయిన సమాధానములిచ్చుటకు నిరాకరించుటకు అవకాశం లేక ప్రతి వ్యక్తి తనకు తెలిసినంతవరకు విశ్వాసించదగిన జవాబు చెప్పగల్గును. కుటుంబ షెడ్యూలు ఫారముపై కుటుంబయజమాని సంతకం లేక నిశానిగాని, వ్యక్తి చిట్టీలపై ఆ వ్యక్తి లేక ఆ వ్యక్తుల కుటుంబ యజమాని సంతకం లేక నిశాని ఉండడం గణకుల బాధ్యతలకు కూడ శుభప్రదం కాగలదు.

2. పూర్తి పేరు లేక పొడి అక్షరములతో వ్యక్తి పేరు.

గణకునిచే పూరింపబడే ఫారములలో యజమాని పేరు, వ్యక్తి పేరు వ్రాయునప్పుడు ఇంటి పేరులో కూడ ఆ వ్యక్తి పూర్తి పేరు లేక కనీసం పొడి అక్షరములతో ఆ వ్యక్తి పేరు వ్రాయడం యుక్తార్థ సమాచార సేకరణ చేసినట్లు కాగలదు. [నిత్య జీవితంలో ఏ కాగితంపై పేరు వ్రాయవలసి వచ్చినా ఇంటి పేరుతో కూడ పూర్తి పేరు లేక పొడి అక్షరములతో పేరు వ్రాయుచున్నాముకదా!]

3. తక్కువ ఇండ్లను కేటాయించడం— ఎక్కువమంది గణకులను నియమించడం.

ప్రతి కుటుంబానికి కుటుంబ షెడ్యూలు మొదటి భాగము : కుటుంబ వివరములలో 15 ప్రశ్నలు మరియు కుటుంబ షెడ్యూలు రెండవ భాగం, జనాభా రికార్డులోని 1 నుండి 7 వరకు గల కాలములు [2వ భాగములో 35 కాలములు ఉన్నవి] తదుపరి కుటుంబంలోని ప్రతి వ్యక్తికి వ్యక్తి చిట్టీ పర్వ సామాన్యంలో 16 ప్రశ్నలు, సమీపా 6 ప్రశ్నలు నింపవలెను. అటు తర్వాత జనాభా రికార్డులోని 8 నుండి 35 కాలములను ఏ రోజు కారోజు గణకుడు తానునింపిన కుటుంబ జాబితాలోని వ్యక్తుల వివరాలను రోజు చివర ఇంటికి తిరిగివచ్చిన తర్వాత నింపవలెను. [జనాభా గణన, పునః పరిశీలన శ్రద్ధతో నిర్వర్తించి 11 రకాల రికార్డులను గణకుడు తన సూపర్‌వైజరుకు ఇవ్వవలెను.]

ఈ సందర్భమున గణకుల కొన్ని సమస్యలు:

1. ఒక గణకుడు ఒక రోజులో ఎన్ని కుటుంబములవారిని [ఒక్కొక్క కుటుంబం 15+7:22 కాలములు] ఎంతమంది వ్యక్తులను [

అటవీ సంపద అక్రమ రవాణా వార్తల ఖండన

భద్రాచలం, జనవరి 7: లక్షలాది రూపాయల విలువైన అటవీ సంపద దొంగరవాణా అవుతున్నదని కొన్ని వార్తాపత్రికలు ప్రచురించిన సమాచారం నిజంకాదని, కేవలం కొన్ని వేల రూపాయల విలువైన పరుకు మాత్రమే దొంగరవాణా అవుతున్నదని మండల అటవీశాఖాధికారి శ్రీ వై. ఎస్. రంగారావు స్పష్టం చేశారు.

కలప దుంగలను అక్రమ రవాణాచేస్తున్న వారిని, పట్టుకున్నామని ఈ దుంగల విలువ తొమ్మిదివేల రూపాయలని ఆయన గత 4 న విలేఖరులకు తెలిపారు.

దొంగరవాణా చేసే వ్యాపారులతో అటవీ శాఖకు చెందిన కొందరు అధికారులు కుమ్మక్కయినవారని తనకు ఫిర్యాదుందినాయని, ఈ ఆరోపణలు రుజువయ్యే పక్షంలోవారిపై కఠిన చర్యలు తీసుకోనడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

దొంగరవాణా చేసే వ్యాపారుల మధ్య విభేదాలు ప్రారంభమయి ఈ విధమైన ఆరోపణలు చేయడం కూడా జరుగుతోందని ఆయన తెలిపారు.

ప్రజల సాక్ష్యాధారాలతో అధికార్లపై ఫిర్యాదులు చేస్తున్నప్పటికి పై అధికార్లు ఎందుకు వారిపై చర్య తీసుకోవడం లేదో తెలియడంలేదని ఆలోచిస్తూ కొందరు ఇందిరా కాంగ్రెస్ నాయకులు అటవీశాఖ మంత్రికి ఒక విజ్ఞాపన పత్రం పంపించారు.

భద్రాచలం తిరుపతి బస్‌లు

ఆదిలాబాద్, జనవరి 7: జిల్లాలో వివిధ తాలూకాల నుండి భద్రాచలం, తిరుపతికి రెండు డీలక్స్ బస్సులను ప్రారంభించాలని భారతీయ జనతా పార్టీ జిల్లాశాఖ అధ్యక్షులు శ్రీ డి. గోపాల కిషన్‌రావు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

నిర్మలనుండి, మంచిర్యాల నుండి ఈ రెండు యాత్రా స్థలాలకు బస్సులను ప్రారంభించడం చాలా అవసరమని, పరైన బస్ సౌకర్యం లేక ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని ఆయన ముఖ్యమంత్రికి, రవాణా శాఖ మంత్రికి గత ఒకటవ తేదీన రాసిన లేఖలో పేర్కొన్నారు. [హి. స.]

బంగారప్ప రాజీనామా లేఖ ఇంకా అందలేదు : గుండూరావు

బెంగుళూరు, జనవరి 7 : వ్యవసాయ మంత్రి శ్రీ ఎస్. బంగారప్ప రాజీనామాలేఖ తనకింకా అందలేదని కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ ఆర్. గుండూరావు విలేఖరులకు తెలియ జేశారు.

రాజీనామా లేఖ తనకు అందగానే దానిని గవర్నరు ఆమోదానికి పంపించనున్నట్లు ఆయన చెప్పారు.

ముఖ్యమంత్రి కేంద్ర కమ్యూనికేషన్ల మంత్రి శ్రీ సి. ఎం. స్టీఫెన్‌ను కలుసుకోవడానికి రాజభవన్‌కు వెళ్ళారు. శ్రీ బంగారప్ప రాజీనామా లేఖ ఢిల్లీనుండి పోస్టులో రావచ్చునని, తాను మధురైనుండి ఈలోపే వచ్చానని శ్రీ గుండూరావు తెల్పారు.

శ్రీ బంగారప్ప మొన్న ఢిల్లీలో ప్రధాని శ్రీమతి గాంధికి రాజీనామా లేఖ పంపించి రాత్రి ఇక్కడకు తిరిగి వచ్చారు.

ప్రధాని థాచర్‌చే 6గురు మంత్రుల తొలగింపు

లండన్, జనవరి 7 : బ్రిటిష్ ప్రధాని శ్రీమతి మార్గరెట్ తన మంత్రి వర్గంలోని కొనసాగుతున్న సభా నాయకుడు శ్రీ సెయింట్ జాన్ స్టీవ్‌సహా 5 గురు మంత్రులను తొలగించి, మంత్రి వర్గాన్ని కట్టు దిట్టం చేశారు. మంత్రుల తొలగింపు వార్త వినగానే దాదాపు మందికి ఆశ్చర్యం కలిగింది. ఈ వార్త ప్రకటించే వరకూ ఎవరికీ ఏమీ తెలియదు. ప్రధాని థాచర్ ఏవిధమైన సూచన కూడా చేయలేదు.

వంశీ బెంగుళూరు శాఖను ప్రారంభిస్తున్న శ్రీ పి.బి. శ్రీనివాస్, వంశీ రామరాజు, వంశీ పార్థసారథి.

తనయ కన్న తల్లిపై ఎక్కువ మోజు

న్యూఢిల్లీ, జనవరి 7: తనని వివాహం చేసుకోవడానికి అనేకమంది ముందుకు వస్తున్నారని, ఈ విషయాన్ని మధ్యవర్తుల ద్వారా తెలియ చేస్తున్నారని, తనను పెళ్లి చేసుకోవాలను కుంటున్న వారిలో మంత్రులు, దేశాధికారులు, కోటీశ్వర్లుతో పాటు ఇద్దరు ముస్లిమేతర దేశాధ్యక్షులు కూడా ఉన్నారని స్వర్గీయ మాజీ ఇరాన్‌షా మహమ్మద్ భార్య ఫారాపహ్లావీ తమ్పుట వార్తాపత్రిక 'మోతబర్'కు ఇచ్చిన ఒక ప్రత్యేక ఇంటర్వ్యూలో తెలిపారు.

ముస్లిమేతర దేశాధ్యక్షులపేర్లు చెప్పడానికి ఆమె నిరాకరించారు. సమయం వచ్చినప్పుడు అందరి పేర్లు తెలియ చేస్తానని మంగళ ప్రశ్నకు సున్నితమైన సమాధానం చెప్పారు.

తన కుమార్తె యువరాణి ఫారా రాజ కంటె ఎక్కువగా తనను వివాహం చేసుకోవడానికి ముందుకు వస్తున్నారని ఆమె చెప్పారు.

అయితే తాను ఇందుకు సుముఖంగా లేనని, తనకీ సంగతి పంతోషం కలిగించడంలేదని, తానుస్వర్గీయ షాను ఎంతగా ప్రేమించిందో, ఆరాధించిందో తెలుసుకోలేనివారే ఈ ప్రయత్నాలకు దిగుతున్నారని, తన మానసికావస్థను తెలుసుకోకుండా చేస్తున్న ఈ ప్రయత్నాలు తన కెంతో బాధ కలిగిస్తున్నాయని శ్రీమతి ఫారా వాపోయారు. ఆమెను వివాహం చేసుకోవాలనుకుంటున్న వారి గురించి ప్రశ్నించగా ఈ సంబంధాలన్నీ సంప్రదాయసిద్ధమైనవేనని, వారందరితో రాకపోకలున్నాయని శ్రీమతి ఫారా ప్రత్యుత్తరమిచ్చారు.

మంగళ ప్రశ్నకు సమాధానం ఇస్తూ, క్యాన్సర్ వ్యాధి తగులుతుందేమో వంశావారంగా వస్తున్నదని, తన మామగారు, భర్తను ఆ వ్యాధి బలి తీసుకున్నదని, తన అడబడుచు లిద్దరికి కూడా ఈ వ్యాధి వుందనీ ఆమె చెప్పారు.

ఇరాన్ మాజీ ప్రధాన మంత్రి షాపూర్ బఖ్తియార్‌కు ఇరాన్ షా కుటుంబానికున్న రాజకీయ సంబంధాలని గురించి ప్రశ్నించగా శ్రీ బఖ్తియార్‌తో తమకు రాజకీయ సంబంధాలు కాని, సిద్ధాంత సంబంధాలు కాని ఏమీ లేవని, అసలు బఖ్తియార్‌కు రాజకీయ స్థితి అంటూ ఒకటేదేనని, కనుక తాము ఆ విషయాన్ని అంతగా పరిగణించలేదని ఆమె చెప్పారు. [హి. స.]

సిద్ధాని వీరమల్లు హ

హైదరాబాదు, జనవరి 7: ప్రముఖ చిత్రలేఖకులు శ్రీ సిద్ధాని వీరమల్లు పశ్చిమగోదావరి జిల్లా కవిటం గ్రామములో యిటీవల మరణించారు. ఈయనకు ముగ్గురు కుమారులు వీరిలో ఒకరు శ్రీ నాగభూషణం కేంద్ర సహకార బాంకులో పౌరసంబంధ అధికారిగా పని చేస్తున్నారు.

దేవాలయ అధికారుల పట్ల ప్రభుత్వం చిన్న చూపు

ఆత్మకూరు, జనవరి 7: దేవాదాయశాఖ కార్యనిర్వహణాధికార్లుగా 1970 లో ఉద్యోగాలలో చేరిన 600 మంది అధికారుల సర్వీసులను రాష్ట్రప్రభుత్వం ఇంతవరకూ క్రమబద్ధం చేయలేదు. క్రమబద్ధం కానందువల్ల వారికి గత పద కొండేళ్లుగా ప్రమోషన్లు లేవు.

శాసనసభ్యుడు శ్రీ బి. శేషశయనరెడ్డి ఇటీవల ఈ విషయాన్ని ఒక లేఖ ద్వారా ముఖ్యమంత్రి, దేవాదాయశాఖ మంత్రిదృష్టికి తీసుకువచ్చారు.

1970 లో రాష్ట్ర ప్రభుత్వం ఎల్.డి.సి. అర్హులన్న ఆరువందల మందిని దేవాలయాల కార్యనిర్వహణాధికార్లుగా నియమించింది.

వీరి సర్వీసులను క్రమబద్ధం చేయకపోవడంతో ప్రభుత్వోద్యోగుల వేతనాలు పెరుగుతున్నా వీరి వేతనాలలో మాత్రం మార్పు రాలేదు.

దేవాలయాలకు వచ్చే ఆదాయం నుండి వారికి వేతనాలు చెల్లించవలసి ఉంది. కాని అతివృష్టి అనావృష్టి పరిస్థితుల వల్ల దేవాలయాల ఆదాయం పెరగడం లేదు. ఆ కారణంగా వారి వేతనాలలో కూడా మార్పు రాలేదు.

వారికి ప్రభుత్వ నిధుల నుండి నేరుగా వేతనాలు చెల్లించి వారి సర్వీసులను క్రమబద్ధం చేసి, వారి పరిస్థితులను మెరుగుపరచాలని ఆయన విజ్ఞప్తి చేశారు. [హి. స.]

ప్రతిఆదివారం దిల్‌షుక్‌నగరం గండిపేట బస్

హైదరాబాదు, జనవరి 7 దిల్‌షుక్‌నగర్ నుండి ప్రతి ఆదివారం గండిపేటకు ఆర్. టి. సి. బస్సు సౌకర్యం కలుగ జేసింది. బస్సు ఉదయం 10 గంటలకు దిల్‌షుక్‌నగర్ నుండి బయలుదేరి గండిపేట నుండి సాయంకాలం 5 గం. లకు తిరిగి వస్తుంది. కోటి మెడికల్ కాలేజి, నాంపల్లి, మెహిదీ పట్నం, లంగర్ హౌస్ ద్వారా గండిపేట చేరుకుంటుంది. రానూ పోను బస్సు చార్జీ రు. 2.25.

వర్సంపేట, గూడూరులను కరువు ప్రాంతంగా ప్రకటించాలని విజ్ఞప్తి

హైదరాబాదు, జనవరి 7: వరంగల్ జిల్లా వర్సంపేట, గూడూరు తాలూకాలను కరువు ప్రాంతాలుగా ప్రకటించి, కరువు సహాయ కార్యక్రమాలు చేపట్టాలని శాసనసభ్యుడు శ్రీ ఎ. ఓంకార్ ఒక ప్రకటనలో కోరారు. ఈ రెండు తాలూకాలను ప్రకటిత కరువు తాలూకాల జాబితాలో చేర్చకపోవడం పట్ల ఆయన వివరం ప్రకటించారు.

అస్సాం ఉద్యమంలో 290 మంది మృతి

న్యూఢిల్లీ, జనవరి 7 : అస్సాంలో విదేశీయుల సమస్యపై ఆందోళన ప్రారంభింపబడిన నాటినుండి 290 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారని, మరో 240 మంది జాడ తెలియడం లేదని దేశీయాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి ఒకరు తెల్పారు.

:.o :

బి. హెచ్. ఇ. ఎల్. హెచ్. ఎం. టి. సంస్థలచే కేంద్రానికి రు. 10 కోట్లు సమర్పణ

న్యూఢిల్లీ, జనవరి 7: ప్రభుత్వరంగంలోని బి. హెచ్. ఇ. ఎల్. హెచ్.ఎంటి.సంస్థలనుండికేంద్రప్రభుత్వానికి డివిడెండ్‌గా రు. 10 కోట్లకు రెండు చెక్కులు రాష్ట్రపతి శ్రీ నీలం సంజీవ రెడ్డికి సమర్పించారు.

కర్నూలుజిల్లా

కర్నూలుజిల్లాలో త్వరితగతిన కరువు పనులు నిర్వహణ

కర్నూలు, జనవరి 7: రాష్ట్రంలో దుర్భిక్ష ప్రాంతాల్లో సహాయ కార్యక్రమాలకు నిధుల కొరత లేదని, రూ. 27.5కోట్లు కేంద్రసహాయంలో ఇప్పటి వరకూ రూ. 11 కోట్లు విడుదలయిందని, త్వరలోనే మిగిలిన రూ. 16.5 కోట్లు విడుదలవుతుందనిరాష్ట్ర ప్రభుత్వప్రధానకార్యదర్శి శ్రీ యస్. ఆర్. రామమూర్తి పత్రికావిలేఖరులకు చెప్పారు.

సహాయకార్యక్రమాలు సత్వరం జరగడానికి ప్రభుత్వం రిలీఫ్ కమిషనర్‌గా శ్రీ కె. చక్రవర్తిని నియమించిందని, కేంద్రం అంగీకరించకపోయినా ఉపాధి కల్పనకు రోడ్ల నిర్మాణం పనులు చేపడుతున్నామని శ్రీ రామమూర్తి వెల్లడించారు. ఈ ఏడాది రాష్ట్రంలో 85వేల మందికి వృద్ధాప్య పింఛను ఇస్తారని కూడ ఆయన చెప్పారు.

కర్నూలు జిల్లాలో సహాయ కార్యక్రమాల గురించి ప్రస్తావిస్తూ, రూ. కోటి వ్యయంతో మాధవరం వద్ద బాలెన్సింగ్ రిజర్వాయర్ నిర్మాణం చేపడతారని ఇందువల్ల 500 మందికి ఉపాధి లభిస్తుందని శ్రీ రామమూర్తి చెప్పారు. అంత్యంగా కరువు పనులు ప్రారంభించిన జిల్లాలో 75శాతం పనులు పూర్తయాయని ఆయన తెలిపారు. దుర్భిక్ష ప్రాంతాలనుంచి ప్రజలు వలస పోతున్నారనే వార్తలను ఆయన ఖండించారు.

రిలీఫ్ కమిషనర్ శ్రీ చక్రవర్తి కూడాతమ పత్రికా గోష్ఠికి హాజరైనారు. అంతకుముందు శ్రీ రామమూర్తి జిల్లాఅధికారులతో సహాయ కార్యక్రమాల ప్రగతి గురించి చర్చలు జరిపారు.

నంద్యాల తాలూకా జనతా పార్టీ కొత్తకార్యవర్గం

నంద్యాల తాలూకా జనతాపార్టీ విభాగానికి కొత్త కార్యవర్గం ఇటీవల ఏకగ్రీవంగా ఎన్నికయింది. అధ్యక్షుడు : శ్రీ బి. సర్వేశ్వర రెడ్డి, ఉపాధ్యక్షులు, శ్రీ ఎ. భాస్కరరెడ్డి శ్రీ సయ్యద్ మహమ్మద్ పాదానగర్, కార్యదర్శి శ్రీ బి. ప్రతాప రెడ్డి, సంయుక్త కార్యదర్శి శ్రీ ఎ. నాగిరెడ్డి, కోశాధికారి: శ్రీ జి. వి. సుధాకరరెడ్డి.

పార్టీ పట్టణ విభాగానికి కూడా కొత్త కార్యవర్గం ఎన్నికయింది. అధ్యక్షుడు: శ్రీ జి. ఒబుల రెడ్డి, ఉపాధ్యక్షులు: శ్రీ సి. గురప్ప శ్రీ పి. పెద్దనుబ్బయ్య, కార్యదర్శి : శ్రీ యస్. నారిదాసు, కోశాధికారి : శ్రీ నుబ్బారావు.

రిటర్నింగ్ ఆఫీసర్‌గా శ్రీ శేషేంద్ర శర్మ వ్యవహరించారు.

కర్నూలులో విద్యార్థి సమాఖ్య సమావేశం

కర్నూలు, జనవరి 7 భారత విద్యార్థి ఫెడరేషన్ జనవరి 7న కోల్పువ సందర్భంగా స్థానిక సి. ఐ. టి. యు ఆఫీసులో ఇటీవల సర్వసభ్య సమావేశం శ్రీ యు. యల్. మోహన్ అధ్యక్షతన జరిగింది. మృతవీరులకు జోహార్లర్పిస్తూ సమావేశం మౌనం పాటించింది.

గత 10 సం. రాలుగా విద్యార్థుల దైనందిన సమస్యలపై ఈ సంస్థ పోరాడుతూ తన రాజకీయ కర్తవ్యాన్ని నిర్వహిస్తుందని, ఐలోపేలమైన నామమాత్ర ఉద్యమాన్ని నిర్మించి విద్యార్థులను ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికై నిరంతరం తన పోరాటాన్ని కొనసాగిస్తుందని, భారత దేశంలో వివిధ సమస్యల పరిష్కారానికి పెట్టుబడిదారి సమాజాన్ని సమూలంగా కూల్చివేసి సోషలిస్టు వ్యవస్థను ఏర్పాటు చేసుకొనుట ద్వారానే పరిష్కరించబడుతాయని శ్రీయుతులు నాగేశ్వరరెడ్డి, రవిశంకర్, సంస్థ పట్టణ కార్యదర్శి శ్రీ పి. రాధాకృష్ణారావు, కె. ఎం. సి. విభాగానికి కార్యదర్శి శ్రీ జి. విజయకుమార్, విద్యార్థి సమాఖ్య జిల్లా కార్యదర్శి శ్రీ పి. వి. రాంప్రసాద్ ఉపన్యసించారు.

జిల్లా రైతు సంఘం కార్యదర్శి శ్రీ టి. నరసింహయ్య, సి. ఐ. టి. యు. నాయకులు శ్రీ యం. ఏ. గఫూర్, శ్రీ వేంకటేశ్వరి బ్రిటిషు కాలంనాటి విద్యావిధానం నేటికి కొనసాగడాన్ని విమర్శిస్తూ నూతన శాస్త్రీయమైన విద్యా విధానానికై పోరాడవలసినదిగా సందేశాలిచ్చారు.

శ్రీలంకపై, మైనారిటీలపై సాగుతున్న అత్యాచారాలను, మతోన్మాద, వేర్పాటు ధోరణులను అరికట్టాలని సమావేశంలో తీర్మానించారు.

కర్నూలు జిల్లాలో డిపోలు

కర్నూలు, జనవరి 7 : కర్నూలు జిల్లాలో ఆదోని, నంద్యాల, కర్నూలు, పత్తికొండ, ఆలూరు, మంత్రాలయం, ఎమ్మిగనూరు, డోన్ ప్రాంతాలలో ఆర్. టి. సి. డిపోలు ఏర్పాటు చేయడానికి ప్రభుత్వం నిర్ణయించిందని ఆర్. టి. సి. ఛైర్మన్ శ్రీ ఎ. ఎస్. ఆర్. ఆంజనేయులు తెలిపారు.

ప్రత్యేక తగ్గింపు

20%

15-1-81 వరకు

నరాలు బలహీనమైనప్పుడు అంతా పోగొట్టుకున్నట్లే

★ దురదృష్టం ★ ఆందోళన
★ పని భారము ★ దీర్ఘకాలంగా అజీర్ణం

నరాల బలహీనతకు ముఖ్య కారణాలు

★ మతిమరుపు ★ భయాందోళన
★ భ్రమ ★ ఆత్మహత్యాలోచనలు
★ మతిభ్రమణం

వీటి వలన ఏర్పడే పరిణామాలు

నరముల బలహీనత కారణంగా
మీరు బాధపడుతూ వుంటే

కవిరాజ్ పండిట్ దుర్గాదత్త శర్మ
వైద్య వాచస్పతిని

ఈ దిగువ కేంద్రములలో సంప్రదించండి:

హైదరాబాదు: 12 & 13 జనవరి 1981 - ఉ. 8.00 నుండి సా. 7.00 గంటల వరకు.— తాజమహల్ హోటల్, కింగ్‌కోటి రోడ్, ఫోన్: 221167.

ఖమ్మం: 14 జనవరి — ఉ. 8.00 నుండి సా. 4.00 గంటల వరకు. — హోటల్ కిన్నెర. ఫోన్: 669,

పై కార్యక్రమాన్ని గురించి మీ నివాసాల గల వైద్య నంపాలి పొందండి.

సమరియాస్ ఫైనాన్సెస్ ఇస్తుంది ప్రకటన

1%

1981 జనవరి 31 వరకు.

టెర్మ్ డిపాజిట్ అవధి 12 నెలలు మరియు దానికి పైన

దయచేసి గమనించండి:

1. క్రొత్త సంవత్సరపు గిఫ్టులను 1981 జనవరి 1 నుండి స్వీకరించి అన్ని డిపాజిట్లులనూ ఇవ్వబడును.
2. డిపాజిట్ అవధి 12 నెలలు మరియు దానికి పై
3. డిపాజిట్టులను 500/- మరియు దానికిపైన మల్టిపుల్స్ 100 లో స్వీకరించబడును
4. 1981 జనవరి 1 నుండి 31వ అవధిలో డిపాజిట్టులను స్వీకరించి అధిక వడ్డీ ఇవ్వబడును
5. తగిన అధిక వడ్డీతో నేడు డిపాజిట్టులను చెక్/డ్రాఫ్ట్ మూలంగా ఉచితముగా స్వీకరించబడును.

వడ్డీ దరలు

	మామూలు దరలు	ప్రత్యేక వడ్డీ
12 నెలలు ఫిక్స్‌డ్ డిపాజిట్	14%	15%
24 నెలలు ఫిక్స్‌డ్ డిపాజిట్	15%	16%
36 నెలలు ఫిక్స్‌డ్ డిపాజిట్	15.5%	16.5%
60 నెలలు ఫిక్స్‌డ్ డిపాజిట్	16.5%	17.5%
120 నెలలు ఫిక్స్‌డ్ డిపాజిట్	17%	18%

ఈ క్రిందటి బ్రాంచీలలో డిపాజిట్టులను అధిక వడ్డీతో స్వీకరించబడును.

		ఫోన్
మదరాసు	168, బిగ్ స్ట్రీట్, ట్రిప్లికేన్, మదరాసు-5	841671
బెంగళూరు	12/4, డిక్సన్ రోడ్, బెంగళూరు-42	579542
త్రివేంద్రం	1, పి.ఎస్.టి. జంక్షన్, త్రివేంద్రం-4	62190
	2, రోహాణి కాంపౌండ్, పట్టం, త్రివేంద్రం-4	8280
తిరువన్నా	ఎం.సి. రోడ్, తిరువన్నా-1	2773
కోట్టయం	పై.ఎం.సి.ఎ. బిల్డింగ్, కోట్టయం-1	4161
ఎర్నాకులం	హైకోర్టు జంక్షన్, కొచ్చిన్-11	36747
రన్ని	మాడపల్లిల్ బిల్డింగ్, వళవంగడి, రన్ని	362
అలెప్పీ	వళవంగడి జంక్షన్, అలెప్పీ-1	4002

సమరియాస్ ఫైనాన్సెస్

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీస్:

29, లస్ అవెన్యూ, మదరాసు-4, ఫోన్: 75523, 75524

రూ. 2.75 కు 20
స్థానిక పన్నులు అదనం.

చట్టబద్ధమైన హెచ్చరిక: సిగరెట్ తాగడం ఆరోగ్యానికి హానికరం
STATUTORY WARNING: CIGARETTE SMOKING IS INJURIOUS TO HEALTH

CASYB-244-145-TG

మెయిన్ డీలరు: మెసర్స్. కొవ్వూరి గాంధి, తాడేపల్లిగూడెం — 534 101

రేపే ఉదయం ఆటతో... విడుదల! ఈ దిగువ కేంద్రాలలో

విజయవాడ	....	లక్ష్మి టాకీస్
విజయవాడ	....	సరస్వతి పిక్చర్ ప్యాలస్
విశాఖపట్నం	....	సరస్వతి పిక్చర్ ప్యాలెస్
విశాఖపట్నం	....	రామా పిక్చర్ ప్యాలెస్
గుంటూరు	....	రాధాకృష్ణ టాకీస్
గుంటూరు	....	అలంకార్ టాకీస్
నెల్లూరు	....	మాథన్ థియేటర్
విజయనగరం	....	లక్ష్మి సరస్వతీ టాకీస్
ఏలూరు	....	వెంకట్రామా థియేటర్
ఏలూరు	....	రామా మహల్ (ఉదయం ఆటలు మాత్రమే)
మచిలీపట్నం	....	నటరాజ్ థియేటర్
తణుకు	....	రాయల్ టాకీస్
శ్రీకాకుళం	....	శ్రీ ఆంజనేయ టాకీస్
పాలకొల్లు	....	రత్నా టాకీస్
చీరాల	....	మోహన్ థియేటర్
చిలకలూరిపేట	....	శ్రీనివాస థియేటర్
మంగళగిరి	....	శ్రీనివాస మహల్
కాకినాడ	....	పద్మ ప్రియ (ఏ/సి)
కాకినాడ	....	స్వప్న థియేటర్ (ఏ/సి)
రాజమండ్రి	....	శ్యామలా థియేటర్
రాజమండ్రి	....	మేనక థియేటర్
రామచంద్రాపురం	....	కిషోర్ టాకీస్
చిత్తూరు	....	గౌరీనాథ థియేటర్
తిరుపతి	....	జ్యోతి మహల్
కడప	....	రహత్ మహల్
కర్నూలు	....	నటరాజ్ థియేటర్
అనంతపురం	....	శాంతి థియేటర్
బళ్ళారి	....	రాధికా థియేటర్
హైదరాబాద్	....	సంధ్య థియేటర్ (ఏ/సి)
హైదరాబాద్ (అమీర్‌పేట)	....	శ్రీరమణ థియేటర్ 70mm ఏ/సి
హైదరాబాద్ (బాలానగరు)	....	శోభన థియేటర్
హైదరాబాద్ (ఖైరతాబాద్)	....	షామ్ థియేటర్ (ఏ/సి)
హైదరాబాద్	....	కమల్ టాకీస్
సికిందరాబాద్	....	అలంకార్ టాకీస్
సికిందరాబాద్	....	రామ్ థియేటర్
వరంగల్	....	కాకతీయ 70 ఎం ఎం
వరంగల్	....	కృష్ణ కళామందిర్
కొత్తగూడెం	....	దుర్గా కళామందిర్

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29, Editor: S. Radha Krishna. Phones: 36992, 35867.

శ్రీ నారద తుంబుర గానకళా స్రవంతి ఆధ్వర్యాన త్యాగరాయ గానసభ ఆడిటోరియంలో శ్రీ ఎ. కె.సి. నటరాజన్ క్లారినెట్, శ్రీ బి.ఎన్. సురేష్ వేణుగానకచేరీ జరిగింది. ఉభయుల ప్రతిభ ప్రేక్షకుల ప్రశంసలు పొందింది. 'వాతాపి' తో ప్రారంభమై 'ఎందరో మహానుభావులు', 'చక్కని రాజమార్గం' గానం చేశారు. శ్రీ యల్లా వెంకటేశ్వరరావు మృదంగంతోను, శ్రీ హెచ్.డి. రామాచారి కంజీరాతోను సహకరించారు. కాంభోజి, హంసధ్వని, రేవతి, నీలాంబరి రాగాలు ఆలాపించారు. ముగింపులో 'సింధు భారతి' ఒక ఆకర్షణ.

మద్యం + మగువ = అనారోగ్యం

లక్నో, జనవరి 7:

మద్యపానం, లైంగిక సంబంధాల వల్ల గుండెజబ్బులు నయమవుతాయని ఇటీవల ఇజ్రాయెల్‌కు చెందిన ఒక డాక్టర్ చేసిన ప్రకటనను ప్రముఖ యోగ చికిత్సా నిపుణుడు డాక్టర్ రమాకాంత్ మిశ్రా ఖండించారు.

సంభోగించే వారిని, మద్యపాన ప్రియులను గుండె జబ్బుల నుంచి రక్షించలేమని, కేవలం యోగాభ్యాసం, వ్యాయామం వంటి పద్ధతుల ద్వారా మాత్రమే గుండె జబ్బులను నయం చేయగలమని ఆయన స్పష్టం చేశారు.

మనస్సును భయాందోళనల నుంచి దూరం చేయడం, ఉద్రేకపడకపోవడం వల్ల గుండె జబ్బులు రావని, కేవలం యోగాభ్యాసం వల్లనే ఇవి సాధ్యమవుతాయని ఆయన అన్నారు. యోగాభ్యాసం ద్వారా సంభోగక్రియను కూడా ఎటువంటి ఉద్రేకానికి, అతిగా లోనుగాకుండా జరపవచ్చని ఆయన అన్నారు.

యోగాభ్యాస మనేది ఒక సహజమైన విద్య అని, దీని ద్వారా ధర్మార్థ కామ, మోక్షాలను సాధించవచ్చని అంటూ పరిపూర్ణ ఆరోగ్యంయోగాభ్యాసం ద్వారా సాధ్యమవుతుందే తప్ప భోగించడం ద్వారా కాదని ఆయన వెల్లడి చేశారు. (హి.స.)

ప్రభుత్వ రంగం సంస్థల సమ్మెపై ద్వైపాక్షిక చర్చలు

బెంగుళూరు జనవరి 7:

ప్రభుత్వ రంగానికి చెందిన భారీ పరిశ్రమలలో గత పన్నెండు రోజుల నుంచి జరుగుతున్న ఆందోళనను సమాప్తం చేయడానికి కార్మిక సంఘాలు, యాజమాన్యాల మధ్య నేడు ద్వైపాక్షిక చర్చలు ప్రారంభమైనాయి.

ఈ ఆందోళనలో హిందూస్థాన్ మెషీన్ టూల్స్, హిందూస్థాన్ ఏరోనాటిక్స్ లిమిటెడ్, ఇండియన్ టెలిఫోన్ ఇండస్ట్రీస్, ఇ.సి.ఐ.ఎల్. వగైరా భారీ పరిశ్రమలకు చెందిన సుమారు రెండు లక్షల మంది కార్మికులు పాల్గొన్నారు.

భారత భారీ విద్యుత్పరికరాల సంస్థతో సమానంగా కనీస వేతనం నిర్ణయించ, తప్ప మరే షరతులకు అంగీకరించబోయేది లేదని కార్మిక సంఘాల నాయకులు స్పష్టం చేశారు (హి.స.)

రేపే ఉదయం ఆటతో.... విడుదల! ఈ దిగువ కేంద్రములలో...

విజయవాడ	—	శ్రీ రామా టాకీస్
విజయవాడ	—	శేష్‌మహల్
గుంటూరు	—	లిబర్టీ థియేటర్
విశాఖపట్నం	—	రాజేశ్వరీ కళామందిర్
విశాఖపట్నం	—	కృష్ణా పిక్చర్ ప్యాలెస్
రాజమండ్రి	—	సరస్వతి
కాకినాడ	—	సత్యగౌరి మహల్
నెల్లూరు	—	రంగ మహల్
ఏలూరు	—	వెంకటేశ్వర టాకీస్
శ్రీకాకుళం	—	రామకృష్ణా టాకీస్
మచిలీపట్నం	—	రామకృష్ణా టాకీస్
తాడేపల్లిగూడెం	—	రేలంగి చిత్రమందిర్
హైదరాబాద్	—	శాంతి (ఏ.సి)
చిలకలగూడా	—	శ్రీదేవి (ఏ.సి.)
అమీర్‌పేట	—	సత్యం (70 ఎం.ఎం.)
సికిందరాబాద్	—	నటరాజ్

[ప్రతి రోజు ఉ. 11 గంటల ఆటలు మాత్రమే]

ఖమ్మం	—	కిన్నెరసాని

కొయినా భూకంపాలకు కారణం! సైన్స్ కాంగ్రెస్ సభలో వివరణ

వారణాసి, జనవరి 7:

రిజర్వాయర్‌ను అమిత వేగంగా నీటితో నింపినవుడల్లా కొయినా ఆనకట్ట ప్రాంతంలో భూకంపాలు వస్తున్నట్లు, హైదరాబాద్‌లోని జాతీయ భూభౌతిక పరిశోధనా సంస్థ శాస్త్రజ్ఞులు సేకరించిన సమాచారం వల్ల తెలుస్తున్నది.

ఈ సంస్థలో సెస్మాలజీ శాఖ అధిపతి డాక్టర్ హెచ్. కె. గుప్తా మంగళవారంనాడు ఇక్కడ సైన్స్ కాంగ్రెస్ సమావేశాల్లో మాట్లాడుతూ, 1967, 73, 80 సంవత్సరాల్లో కొయినా ప్రాంతంలో భూకంపాలు సంభవించాయని, ఈ మూడుసార్లూ రిజర్వాయర్‌లో నీటిమట్టం వారానికి 43 అడుగుల చొప్పున పెంచబడిందనీ చెప్పారు. ఇంత వేగంగా నీటిమట్టం పెరగకుండా చూస్తే బహుశా ఈ ప్రాంతంలో భూకంపాలు రాకుండా ఆరికట్టవచ్చునని శ్రీ గుప్తా అన్నారు.

ప్రపంచ వ్యాప్తంగా 40 ఆనకట్ట ప్రాంతాలలో ఇదే కారణం వల్ల భూకంపాలు సంభవించినట్లు భూభౌతిక పరిశోధనా సంస్థ అధ్యయనంలో వెల్లడయినట్టు ఆయన తెలిపారు. గ్రీసు దేశంలోని క్రెమస్తా, వైజీరియాలోని కరిబీ ఛైనాలోని సింగ్ పెంగ్ కియాంగ్, రష్యాలోని నేరెన్ ఆనకట్ట ప్రాంతాల్లో ఇలాంటి భూకంపాలు సంభవించినట్టు ఆయన పేర్కొన్నారు.

నేరెన్ ఆనకట్ట ప్రాంతంలో 1972 సం.లో పెద్ద భూకంపం వచ్చిందని, రిజర్వాయరులో నీటి పరిణామం గురించి సెస్మాలజీ శాస్త్రవేత్తలు ఎప్పటికప్పుడు జాగ్రత్తగా వ్యవహరించడంతో అప్పటి నుంచి మళ్ళీ భూకంపం రాలేదని శ్రీ గుప్తా వివరించారు.

అంధులైన భగల్‌పూర్ ఖైదీలకు పరిహారం చెల్లించే దెవరు?

న్యూఢిల్లీ, జనవరి 7:

అంధులుగా కావింపబడ్డ భగల్‌పూర్ ఖైదీలకు నష్ట పరిహారం చెల్లించే విషయాన్ని రాజ్యాంగ ధర్మాసనం ముందు పెట్టాలని అటార్నీ జనరల్ శ్రీ లాల్ నారాయణ్ సిన్హా సుప్రీంకోర్టునుకోరారు.

రాజ్యాంగంలో 21వ ఆర్టికలు క్రింద అంధులయిన ఖైదీలు నష్ట పరిహారానికి అర్హులో కాలో నిర్ణయించ వలసిన అధికారం రాజ్యాంగ ధర్మాసనానిదే నని ఆయన అన్నారు. అదే కాకుండా ఈ నష్ట పరిహారాన్ని ఎవరు చెల్లించాలనేది కూడా తేలాలని ఆయన డివిజిన్ బెంచికి విజ్ఞప్తిచేశారు.

అంధుల తరపున వాదిస్తున్న శ్రీమతి కపిలా హింగొరాణి నష్ట పరిహారం రాష్ట్ర ప్రభుత్వం చెల్లించ వలసి ఉంటుందని, పోలీసుల కస్టడీలో ఉన్నప్పుడుఈ సంఘటన జరిగినందువల్ల రాష్ట్ర ప్రభుత్వం భరించాలని వాదించారు. దనికై అటార్నీ జనరల్ ఈ విషయం ధర్మాసనం నిర్ణయించ వలసిందిగా కోరారు.

తమిళనాడు ఖాది & విలేజి ఇండస్ట్రీస్ బోర్డు
కుర్లగం బిల్డింగ్స్, మద్రాసు-1

తేది 1-2-1981 నుంచి ప్రారంభమగు 5 నెలల మాస్టర్ పాటర్ కోర్సులో ప్రవేశములకు పురుష, అభ్యర్థులనుంచి ధరకాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థి 8వ తరగతి వరకు చదివి యుండవలెను లేదా కుమ్మరం వృత్తిలో పూర్వానుభవము ఉండవలెను. వయసు 18 నుంచి 35 సంవత్సరముల వరకు. కుమ్మర కులములకు చెందిన వారికి, రిజిస్టర్డు సంస్థలచే సిఫార్సు చేయబడినవారికి ప్రాధాన్యత చూపబడును.

శిక్షణకాలములో నెలకు రు. 120లు స్టయిఫండు యివ్వబడును. అభ్యర్థి కాలు అండ్ కిచెన్ డిపాజిటు క్రింద రు. 120లు చెల్లించవలెను. కోర్సుచివరన ఈ డిపాజిట్ తిరిగి యివ్వబడును. పేరు, అడ్రసు, పుట్టినతేది విద్య,సాంకేతిక అర్హతలు, అనుభవము, సిఫార్సుచేస్తున్న సంస్థ పేరు, అభ్యర్థి సంతకముతో సాధారణ కాగితముపై దరఖాస్తు సూపరింటెండెంట్, రీజినల్ పాటరీ (ట్రైనింగ్ సెంటర్, సెవ్వాపేట) తిరువళ్ళూరు, తిరువళ్ళూరు తాలూకా, చెంగల్పట్టు జిల్లా, తమిళనాడు, పిన్-602025కు తేది 18-1-1981న, ఆలస్యపుగా చేరునట్లు పంపవలెను.